SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

రాజా స్నో
అందమైన తేజస్సు నిచ్చును

ఆంధ్రపత్రిక

కె. వీరోర్ గారి
ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

302595

Regd. No. H: 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53, సంచిక 212

విజయవాడ, శుక్రవారం 4-11-1966 THE ANDHRA PATRIKA MORNING EDITION 6 పుటలు : 10 పైసలు

విశాఖలోనే అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ: అమృతరావు దీక్ష విరమణ

సూత్రప్రాయంగా కేంద్ర ప్రభుత్వం ఆమోదం

నేడే లోక్ సభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 3:

విశాఖపట్టణంలోనే అయిదవ ఉక్కు ఫ్యాకరీ నిర్మించాలన్న ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించినట్లు తెలుస్తున్నది. వనరులు లభించినప్పుడు ఈ కర్మాగారాన్ని స్థాపించటం జరుగుతుంది.

అయితే కర్మాగారం నాలుగవ ప్రణాళికలోనే నిర్మితమయ్యేది లేనిదీ ఖచ్చితంగా సూచింపబడలేదు. ప్రభుత్వ నిర్ణయంపై ప్రధాని రేపు లోక్‌సభలో సవివరంగా ప్రకటన చేస్తారని భావిస్తున్నారు.

సేలం, హెూస్పేటలలో తుక్కు ఇనుము కర్మాగారాలను నెలకొల్పాలనికూడా ప్రభుత్వం నిర్ణయించినట్లు భావించబడుతోంది. సేలంలో ఏర్పాటయే తుక్కుఇనుము కర్మాగారాన్ని, జపాన్ నిపుణుల బృందం సిఫార్సు ప్రకారం, తక్కువ రకంమిశ్రమతుక్కుఉత్పత్తి ఫ్యాక రీగాఅభివృద్ధి చేయాలని ఉద్దేశింపబడుతున్నది. హెూస్పేట కర్మాగారాన్ని ఉక్కు ఫ్యాక్టరీగా అభివృద్ధిచేయడానికి అవకాశం కల్పించబడుతుంది.

ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన సమయంలోనూ, ప్రతిపాదిత పారిశ్రామిక సంస్థల మార్గదర్శి కత్వాన మంత్రివర్గం ఈ నిర్ణయాలు చేసింది. ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశముఖ్, ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ అశోక్ మెహతా, ఉక్కుశాఖ సహాయ మంత్రి శ్రీ టి.ఎన్. సింగ్ ఈ సంఘంలో సభ్యులుగా ఉన్నారు.

హుకుంసింగ్ ఆదేశం

5వ ఉక్కు ఫ్యాక్టరీ విషయమై రేపు లోక్‌సభలో ప్రభుత్వం ఇదమిత్థమైన ప్రకటన చేయాలని సభాపతి హుకుంసింగ్ నేడు ఆదేశించారు.

ఐదవ ఉక్కు కర్మాగారాన్ని విశాఖపట్టణంలో ఏర్పాటుచేసే విషయమై కేంద్ర మంత్రివర్గం ఈవేళ ఒక నిర్ణయానికి రావచ్చునని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా ఈవేళ లోక్‌సభలో తెల్పారు.

మంత్రి వర్గంలో పరిశ్రమలకు సంబంధించిన ఉప సంఘం ఐదవ ఉక్కు కర్మాగారాన్ని విశాఖపట్టణంలో ఏర్పాటు చెయ్యాలని సిఫార్సు చేసిందంటూ కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలపై ప్రతిపక్ష సభ్యులు ముఖ్యంగా కమ్యూనిస్టు సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించిన మీదట ఆయన ఈ ప్రకటన చేశారు.

ఈ విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం చేయలేదని శ్రీ సిన్హా 'చెప్పిన తరువాత, రేపు ఇందుకు సంబంధించిన ఇదమిత్థమైన ప్రకటన ఒకటి చేయవలసిందని సభాపతి శ్రీ హుకుంసింగ్ మంత్రిని ఆదేశించారు.

ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయిన వెంటనే శ్రీ హెూమీదాజీ ఈ విషయాన్ని ప్రస్తావించారు. మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాన్ని గూర్చి పత్రికలలో వచ్చిన వార్తలు నిజమేనా అని ఆయన అడిగారు.

ముఖ్యమైన నిర్ణయాలు సభలో తెల్పక ముందే పత్రికలకు రహస్యంగా చేరుతున్నందుకు శ్రీ ఎ. కె. గోపాలన్ సహా పలువురు సభ్యులు నిరసన తెల్పారు. తమ పొరపాటు తీర్మానానికి ఏ గతి పట్టిందో తెలుసుకోగోరుతున్నానని కూడా శ్రీ గోపాలన్ అన్నారు.

శ్రీ సత్యనారాయణ సిన్హా ఇలా అన్నారు. "సమస్య ఏమిటంటే కొన్ని సందర్భాలలో పత్రికలలో ఏవో వార్తలు వస్తాయి. మనం వాటిని యదార్థం అనుకుంటాం. ఈ విషయంలో ఇంకా ఎట్టి నిర్ణయం జరుగలేదు. మంత్రివర్గం ఒక నిర్ణయానికి రావాల్సి తోంది. అది ఈ రోజే కావచ్చు.

ఉపసంఘం నిర్ణయం

ఐదవ ఉక్కు కర్మాగారం విశాఖపట్టణంలో ఏర్పాటు కాగలదని నిన్న ఇక్కడ అధికార రీత్యా అందిన సూచనల వల్ల తెలిసింది. ఎనిమిదుగురు సభ్యులతో కూడిన కేంద్ర మంత్రి వర్గ ఉప సంఘం ఈ మేరకు సిఫార్సు చేసినట్లుగా కూడా తెలియ వచ్చింది.

ఉప సంఘం సిఫార్సును కేంద్ర మంత్రి వర్గం ఈ వేళ పరిశీలించి, నిర్ణయాన్ని ప్రకటిస్తుంది.

హెూస్పేట, సేలంలలో ప్రస్తుతానికి తుక్కు ఇనుము కర్మాగారాలు ఏర్పాటు చెయ్యాలని కూడా ఉప సంఘం సిఫార్సు చేసినట్లు తెలిసింది. ఈ కర్మాగారాలను ఉత్తరోత్తరా ఉక్కు కర్మాగారాలుగా మార్చుకునే వీలు ఉంటుంది.

ఐదవ ఉక్కు కర్మాగారం ఎక్కడ ఏర్పాటు చెయ్యాలనే విషయమై ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించటంలో జాప్యం చెయ్యటం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద పెట్టున ఆందోళన జరుగుతోంది.

ఐదవ ఉక్కు కర్మాగారాన్ని విశాఖపట్టణంలో ఏర్పాటు చేయదగునని ఆంగ్లో అమెరికన్ నిపుణుల బృందం సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. మంత్రి వర్గ ఉప సంఘం ఇప్పుడు చేసిన నిర్ణయం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న ఉద్యమం పెరుగుతోంది. ఆందోళన కల్గుతుంది.

అయితే ఈ మూడు ఫ్యాక్టరీల నిర్మాణ కార్యక్రమం ఆర్థిక పరిస్థితి మెరుగుగైన తరువాత ప్రారంభ మవుతుంది. నిజానికి ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించటంలో జాప్యం చెయ్యడానికి ఆర్థిక పరిస్థితే కారణం. నాలుగవ ప్రణాళిక ముసాయిదాలో కొత్త ఉక్కు ఫ్యాక్టరీల ఏర్పాటుకై రు 65 కోట్లు కేటాయించటంజరిగింది. ఈమొత్తాన్ని పై మూడు ఫ్యాక్టరీలకు సంబంధించిన ప్రాథమిక పనులకు వినియోగిస్తారు.

ప్రధానికి మధ్యప్రదేశ్ పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 3 : అయిదవ ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పే విషయంలో ఎలాంటి జాతి, కుల లింగవర్ణన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి మధ్యప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంలో తీసుకున్న నిర్ణయం ఏదైనా సమగ్రంగా ఆలోచించినదై ఉండాలని, దేశ ప్రయోజనాలకు అనుగుణంగా ఉండాలని ప్రధానికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు. దీనిని నిన్న పత్రికల వారికి విడుదల చేశారు.

విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం నెలకొల్పడానికి ఇటీవల జరిగిన అల్లరుల పట్ల వారు విచారం వ్యక్త పరచారు.

ప్రజా శాంతిని భంగ పరిచే వారిని గట్టిగా శిక్షించడం జరుగుతుందని ప్రభుత్వంస్పష్టంగా చెప్పాలన్నారు.

కేంద్ర ఉద్యోగులకు 3వ వేతన సంఘం

ప్రతిపక్షాల విజ్ఞప్తికి మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, నవంబరు 3 : కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం, వేతనాల వ్యవస్థ, తదితర అలవెన్సులను తిరిగి పరిశీలించేందుకు మూడవ వేతన సంఘాన్ని నియమించాలని ప్రతిపక్షాలు చేసిన విజ్ఞప్తిని, ఆర్థిక కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా చేసిన లోక్‌సభలో తిరస్కరించారు.

శ్రీ డి.సి. శర్మ ప్రశ్నకు జవాబిస్తూ మూడవ వేతన సంఘాన్ని ఏర్పాటుచేయ వలసిన సమయం ఆసన్నంకాలేదని ఆయన పేర్కొన్నారు.

రెండవ వేతన సంఘం చేసిన సిఫార్సుల ప్రకారం, కరువుభత్యాన్ని ప్రభుత్వం పెంచుతున్నదనీ, భవిష్యత్తులో కరువుభత్యం ఇవ్వడానికి అవసరించవలసిన చూత్రాలను గజేంద్ర గడ్కార్ సంఘం ప్రస్తుతం పరిశీలిస్తున్నదని, మూడవ వేతన సంఘాన్ని నియమించాలని రెండవ సంఘం సిఫార్సు చేయలేదనికూడ ఆయన అన్నారు.

శ్రీ బి.వి. సుబ్బారెడ్డి హర్షం

ఆంధ్రప్రదేశ్ శాసనసభ అధ్యక్షుడు శ్రీ బి.వి. సుబ్బారెడ్డి ఒక ప్రకటన చేస్తూ, ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై శ్రీ అమృతరావు నిరాహార దీక్ష విరమించడం సంతృప్తికరమైన విషయమని, కేంద్రప్రభుత్వం ఆంధ్రుల న్యాయమైన కోర్కెను పరిశీలించి, ఆంధ్రప్రజలందరికి సంతృప్తికరమైన విధంగా సమస్యను పరిష్కరించగలదని ఆశిస్తున్నానని అన్నారు.

శ్రీ తిమ్మారెడ్డి హర్షం

హైదరాబాద్, నవంబరు 3 : అయిదవ ఉక్కుకర్మాగారం విశాఖపట్టణంలో నెలకొల్పాలన్న ఆంధ్రప్రజల కోర్కెను ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి గుర్తించి, న్యాయం జరుపుతున్నందుకు, ఈ విషయంలో ఆంధ్రప్రజల గాడవాంచను కేంద్రప్రభుత్వానికి నచ్చచెప్పినందుకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి, ఎన్ని కష్టనష్టాలు వచ్చినా అత్యంత స్థైర్యాన్ని ప్రదర్శించిన ఆంధ్రప్రజలకు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడు అభినందనలు తెలిపారు.

ఉపవాసాన్ని విరమించిన శ్రీ అమృతరావును కూడా ఆయన అభినందించారు.

ఆంధ్రుల న్యాయమైన కోర్కెలను ఆందోళనతో నిమిత్తం లేకుండానే ఇకముందైనా కేంద్రం సకాలంలో గుర్తించి న్యాయం కలుగచేస్తుందనే సంపూర్ణ విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

—o:o—

రామేశ్వరం-మద్రాస్ పాసింజర్ కు ప్రమాదం

ప్రయాణీకులకు స్వల్పంగా గాయాలు

ఎర్రాదు, నవంబరు 3 : నేటి సాయంత్రం నాలుగు గంటలకు ఎగ్మూర్ స్టేషన్ చేరవలసి వున్న రామేశ్వరం—మద్రాసు పాసింజర్ రైలుకు, దక్షిణ రైల్వేకుచెందిన విల్లుపురం చెంగల్‌పట్ సెక్షన్‌లో పొక్కం, మధురాంతకం స్టేషన్‌ల మధ్య ప్రమాదం జరిగిందని, ఆరు బోగీలు పట్టాలు తప్పినవని యిక్కడి రైల్వే ప్రధాన కార్యాలయానికి వార్త అందింది.

కొద్దిమంది ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. మధురాంతకంలోని ఒక వైద్యుడు వారికి చికిత్స చేశారు. ప్రమాద కారణం తెలియరాలేదు.

—o:o—

విజయవాడలో పరిస్థితి

పుకార్ల వల్ల తాత్కాలిక ఉద్రిక్తత

విజయవాడ, నవంబర్ 3 విజయవాడ పట్టణం నేడు పలురకాలయిన వదంతులతో అట్టుడికి పోయింది. బీసెంటురోడ్డులో దుకాణాల లూటీ జరుగుతోందని ఎవరో ప్రచారం చేసిన వార్త నిముషంలో పట్టణమంతా ప్రాకిపోయి, పర్తకులలో భీతావహాన్ని కలుగజేసింది.

పోలీసులు కూడా ఈ వార్త విని వెంటనే గవర్నర్ పేట వెళ్లారు. కాని అక్కడేమీ జరుగలేదు. ఒకచోట ఒక సోడా సీసా బద్దలయిందని, ఆ మోత విని అల్లరి మూకలు సోడాలతో కొట్లపైకి దాడికి వస్తున్నారని అపోహ పట్టట్టు చుట్టు పట్ల పుష్కలవారు చెప్పారు. అంటే ఈ వార్త కారు చిచ్చులా క్షణంలో వ్యాపించిపోయింది. రిక్షాలు లాగేవారు, సిటీ బస్సులలో ప్రయాణించే వారు ఈ వార్తను తమం వెళ్లిన చోటికల్లా చేరవేశారు. దానితో గవర్నర్ పేట, గాంధీనగరం, శివాలయం వీధి, సామారంగం చాకిలోని దుకాణాలన్నింటిని వర్తకులు మూసివేశారు.

కొత్త పేటలో నల్లపెండాల ప్రదర్శన ప్రారంభమైనదని ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జీ జరిపారని ఒక వార్త వచ్చింది. సగల దుకాణాలు లూటీ జరుగుతోందని కొందరు పరుగెత్తడం కన్పించింది.

ఈ వార్తలు ఎంతవరకు నిజమో పరిశీలించడానికి వెళ్లగా అక్కడ ప్రదర్శన మూసివేసి అగుపించలేదు. వర్తకు లందరూ దుకాణాలను మూసివేసి వాటి ముందు కూర్చొని వున్నారు.

"ఇక్కడెక్కడో గొడవ జరిగిందట నిజమేనా?" అని వారిని అడిగితే "ఇక్కడంటూ లేదిటుండీ, గవర్నర్ పేటలో దుకాణాల లూటీ జరుగుతోందట కదా! అందువేర కొట్లన్నింటిని కట్టివేసుకుని కూర్చున్నాము" అని వారు బదులు చెప్పారు.

పట్టణంలో నేటి ఉదయం పరిస్థితి లంతా చాలా ప్రశాంతంగా వుంది. దుకాణదారులు తమ దుకాణాలను, హోటళ్ల యజమానులు తమ హోటళ్ళను మామూలుగానే తెరచి వుంచారు. ఎక్కడా ఎటువంటి అల్లరి సంఘటనలు జరగలేదు. ఆకతాయిలు కొందరు ఇటుకరాళ్లు విసరటం వల్ల కొన్ని అద్దాలు పగిలాయి. ఒకటి రెండు చోట్ల పోలీసులు లాఠీఛార్జీ జరిపారు. ఒకచోట పోలీసులు కాల్పులు జరిపారని వదంతి వ్యాపించింది. ఇదంతా ఒక పుకారు మాత్రమే అని తేలింది.

పోలీసులు ఎక్కడా కాల్పులు జరపలేదు. ఎవరికీ గాయాలు తగలలేదు. ఎవరూ మరణించలేదు. ఎక్కడా ఎటువంటి ఆస్తి నష్టం సంభవించలేదు. ఎక్కడా ఎటువంటి అల్లరి సంఘటనలు జరగలేదు. ఎక్కడా ఎటువంటి అల్లరి సంఘటనలు జరగలేదు. ఎక్కడా ఎటువంటి అల్లరి సంఘటనలు జరగలేదు.

అమృతరావు దీక్ష విరమణకు రాష్ట్రంలో అన్ని వర్గాల హర్షం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్ నవంబర్ 3:

విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన సమస్యపై నిరాహార దీక్షపూనిన శ్రీ అమృతరావు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తిపై తమ దీక్షను విరమించినందుకు రాష్ట్రంలోని రాజకీయ, పారిశ్రామిక తదితర వర్గాలవారందరూ హర్షం వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. రాజగోపాల్ ఒక ప్రకటనచేస్తూ, ఇది చాల సంతోషించదగిన విషయమని, పోతే విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక రిస్థాపన సమస్య విషయంలో వాల్గన ప్రణాళికలో ఆర్థికవనరులు లేకపోతే, అయిదవ ప్రణాళికలో సమగ్రమైన కర్మాగారాన్ని నెలకొల్పవచ్చునని అన్నారు. చిన్న ఉక్కు ఫ్యాక్టరీల స్థాపన లాభదాయకం కాదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రోడ్‌యూసింగ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. ఎల్. నరసింహం ఒక ప్రకటన చేస్తూ, మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సుల అనుసరి వనరులు లభ్యమయ్యే విషయంపై ఆధారపడి వుంటుందని, అయితే ఇది ప్రజలకు విజయమని అన్నారు. శ్రీ అమృతరావు నిరాహారదీక్ష విరమించినందున అరెస్టయినవారందరిని విడుదల చేయడం ప్రభుత్వం విధి అని ఆయన చెప్పారు. ఈ ఆందోళన సందర్భంలో మరణించినవారి కుటుంబాలకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని, పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ అధ్యక్షుడు శ్రీ బి.వి. సుబ్బారెడ్డి ఒక ప్రకటన చేస్తూ, ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై శ్రీ అమృతరావు నిరాహార దీక్ష విరమించడం సంతృప్తికరమైన విషయమని, కేంద్రప్రభుత్వం ఆంధ్రుల న్యాయమైన కోర్కెను పరిశీలించి, ఆంధ్రప్రజలందరికి సంతృప్తికరమైన విధంగా సమస్యను పరిష్కరించగలదని ఆశిస్తున్నానని అన్నారు.

శ్రీ తిమ్మారెడ్డి హర్షం

హైదరాబాద్, నవంబరు 3 : అయిదవ ఉక్కుకర్మాగారం విశాఖపట్టణంలో నెలకొల్పాలన్న ఆంధ్రప్రజల కోర్కెను ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి గుర్తించి, న్యాయం జరుపుతున్నందుకు, ఈ విషయంలో ఆంధ్రప్రజల గాడవాంచను కేంద్రప్రభుత్వానికి నచ్చచెప్పినందుకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి, ఎన్ని కష్టనష్టాలు వచ్చినా అత్యంత స్థైర్యాన్ని ప్రదర్శించిన ఆంధ్రప్రజలకు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడు అభినందనలు తెలిపారు.

ఉపవాసాన్ని విరమించిన శ్రీ అమృతరావును కూడా ఆయన అభినందించారు.

ఆంధ్రుల న్యాయమైన కోర్కెలను ఆందోళనతో నిమిత్తం లేకుండానే ఇకముందైనా కేంద్రం సకాలంలో గుర్తించి న్యాయం కలుగచేస్తుందనే సంపూర్ణ విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

—o:o—

ముఖ్యమంత్రి విశాఖయాత్రసఫలం: ప్రధానికృతజ్ఞతతెలుపుతూసందేశం

అన్నిరకాల ఆందోళనలు విరమించాలని ఆంధ్రప్రజలకు బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 3:

విశాఖపట్టణంలో ఉక్కుకర్మాగారం ఏర్పాటుకై నేటికి 20 రోజులుగా నిరాహార దీక్ష కొనసాగిస్తున్న శ్రీ టి. అమృతరావు నేటి మధ్యాహ్నం 3 గంటలకు తమ దీక్ష విరమించారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ అమృతరావుకు ఒక గ్లాసుతో నారింజ రసం ఇవ్వగా ఆయన పుచ్చుకున్నారు.

శ్రీ అమృతరావు అక్టోబర్ 15వ తేదీ నుంచి నిరాహారదీక్షలో ఉన్నారు.

దీక్ష విరమించవల్సినదిగా ఆయనకు సన్నిహితులు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి మధ్యాహ్నం ఒక ప్రత్యేక విమానంలో విశాఖపట్నం బయలుదేరి వెళ్లారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇచ్చిన హామీ దృష్ట్యా కేంద్ర మంత్రివర్గ ఉప సంఘం విశాఖలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు అనుకూలంగా, సిఫార్సు చేసి ఉండటం దృష్ట్యా దీక్ష విరమించవల్సిందిగా శ్రీ అమృతరావును ముఖ్యమంత్రి కోరారు.

కేంద్ర మంత్రివర్గం టూ రెజన్ యూ విషయమై నిర్ణయం తీసుకుంటూ ఉన్నది.

శ్రీ అమృతరావు వయస్సు 40 సంవత్సరాలు. ఆయన గాంధేయవాది. ఆంగ్లో అమెరికన్ నిపుణులసంఘం సిఫార్సుచేసినవిధంగా, ప్రభుత్వ రంగంలో సమగ్రమైన ఐదవ ఉక్కు ఫ్యాక్టరీని విశాఖ పట్నంలో యేర్పాటు చేయాలని కోరుతూ శ్రీ అమృతరావు నిరాహార దీక్ష ప్రారంభించారు. వీరి నిరశన వ్రతానికి సానుభూతిగా రాష్ట్ర వ్యాప్తంగా నిరాహార దీక్షలు సమ్మెలు జరిగినవి.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ.కె.నంబియార్, శాసన సభ్యుడు శ్రీ ఎ.వి. భానోజీరావు, ధాన్యవ్యాపార సంస్థ ప్రాంతీయ మేనేజర్ శ్రీ పి.వి.రత్నంకూడా ముఖ్యమంత్రి వెంట విశాఖ వెళ్ళారు. వీరూనూ మధ్యాహ్నం 2.30 గంటలకు విశాఖపట్నం చేరుకున్నది. ముఖ్యమంత్రి రాత్రి 8 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు.

నేడు న్యూఢిల్లీలో సమావేశమవుతున్న కేంద్రమంత్రివర్గం, ఐదవ ఉక్కు కర్మాగారాన్ని విశాఖపట్టణంలో ఏర్పాటు చేసే విషయంలో అనుకూలమైన నిర్ణయంచేయవచ్చు. ఈ కర్మాగారాన్ని విశాఖలో ఏర్పాటుచేయటం పట్ల సుముఖత్వం వెల్లడిస్తూ, మంత్రివర్గ ఉప సంఘం చేసిన సిఫార్సులను కేంద్ర మంత్రివర్గం చర్చిస్తుంది.

ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి సందేశం

హైదరాబాద్, నవంబరు 3 : ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, పి.సి.సి. అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి నేటి సాయంత్రం 7 గంటలకు విశాఖపట్టణం నుంచి తిరిగివచ్చారు.

ముఖ్యమంత్రి, ప్రధానికి ఈ క్రింది విధంగా తంతి సందేశం : "భగవదనుగ్రహంవల్ల శ్రీ అమృతరావు దీక్షవిరమించి, నేను యిచ్చిన నారింజరసం స్వీకరించారు. ఉక్కుఫ్యాక్టరీ విషయంలో మీరు చూపుతూ వస్తున్న సానుభూతి, ఈ విషయాన్ని పరిశీలనకు మంత్రివర్గ ఉపసంఘం నియామకం ద్వారా మీర్చ నిర్మాణాత్మకంగా గైకొన్న చర్య, విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ నెలకొల్పాలని ఉపసంఘం సిఫార్సు చేసినట్లు పత్రికలలో వచ్చిన వార్తలు, వ్యక్తిగతంగా నేను చేసినవిజ్ఞప్తి, శ్రీ అమృతరావును దీక్ష విరమణకు అంగీకరింపజేశాయి.

"ఇటీవల జరిగిన హింసాచర్యలు ఆయనను చాలా బాధపెట్టాయి. అందరి శ్రేయస్సు దృష్ట్యా హింసాచర్యలు అంతం కావాలని మీరు పంపిన సందేశాన్ని ఆయనకు అందజేశాను."

శ్రీ అమృతరావు దీక్షను విరమించడం, మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సుదృష్ట్యా అన్ని రకాల ఆందోళనలను విరమించవలసిందని, మామూలు పరిస్థితి పునరుద్ధరించవలసిందని అందరినీ విజ్ఞప్తి చేస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

బందోబస్తు కస్టడీలోకి తీసుకోబడిన వారి విషయం ప్రస్తావిస్తూ, వారిని విడుదల చేయటం సహజమేకదా అని ముఖ్యమంత్రి అన్నారు.

కృతనిశ్చయంతో ఆహార రంగంలో చిక్కులు పరిష్కారం

సుబ్రహ్మణ్యం స్పష్టీకరణ : ప్రతిపక్షాలు, ప్రజలు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 3 :

గత సంవత్సరం కలిగిన అనుభవం ప్రాతిపదికగా, తిరిగి రెండవ సంవత్సరంలో ఆహార రంగాన ఉత్పన్నంకాగల చిక్కులను ఎదుర్కొనటానికి ప్రభుత్వం కృతనిశ్చయం అయిఉన్నదని, కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో చెప్పారు.

బీహార్, ఉత్తరప్రదేశ్, తదితర కొరత ప్రాంతాలకు ఆహారధాన్యాల సరఫరా దెబ్బతిని కుండేందుకు, సక్రమంగా, న్యాయంగా పంపిణీ జరిగేందుకు తోడ్పడవలసిందని, ఆయన ప్రతిపక్షాలను, ప్రజలను కోరారు.

అవిశ్వాస తీర్మానంపై చర్చలో జోక్యం చేసుకుంటూ, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అల్లర్లవల్ల ఆ రాష్ట్రంనుంచి కేరళ, బీహార్‌లకు ఆహారధాన్యాల రవాణా దెబ్బతిన్నదని కేంద్రమంత్రి అన్నారు. ఈ నెల బీహారుకు పంపవలసి ఉన్న లక్ష టన్నులలోనూ కొంత భాగం మద్రాసు, విశాఖపట్టణాలనుంచి రవాణా చేయవలసి ఉన్నదని, ఈ రవాణా దెబ్బతిన్నదని ఆయన చెప్పారు.

బీహారులో నిర్వహణా యంత్రాంగాన్ని పటిష్టం చేయవలసి ఉన్నదని చెబుతూ, 'ప్రతిపక్షాలు' ఈ కృషికి అవరోధం కావని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

అవసరమైతే కేంద్రప్రభుత్వ అధికారులు రాష్ట్రానికి వెళ్లి కొత్త బాధ్యతలు స్వీకరిస్తారనీ, వస్తువులు, ద్రవ్యరూపాలు లభించనట్లయితే కేంద్రప్రభుత్వం ఆ రాష్ట్రానికి ఆ వస్తువులు సరఫరా చేయగలదనీ ఆయన తెలిపారు.

అవిశ్వాస తీర్మానంపై చర్చలో జోక్యం చేసుకుంటూ, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అల్లర్లవల్ల ఆ రాష్ట్రంనుంచి కేరళ, బీహార్‌లకు ఆహారధాన్యాల రవాణా దెబ్బతిన్నదని కేంద్రమంత్రి అన్నారు. ఈ నెల బీహారుకు పంపవలసి ఉన్న లక్ష టన్నులలోనూ కొంత భాగం మద్రాసు, విశాఖపట్టణాలనుంచి రవాణా చేయవలసి ఉన్నదని, ఈ రవాణా దెబ్బతిన్నదని ఆయన చెప్పారు.

బీహారులో నిర్వహణా యంత్రాంగాన్ని పటిష్టం చేయవలసి ఉన్నదని చెబుతూ, 'ప్రతిపక్షాలు' ఈ కృషికి అవరోధం కావని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

అవసరమైతే కేంద్రప్రభుత్వ అధికారులు రాష్ట్రానికి వెళ్లి కొత్త బాధ్యతలు స్వీకరిస్తారనీ, వస్తువులు, ద్రవ్యరూపాలు లభించనట్లయితే కేంద్రప్రభుత్వం ఆ రాష్ట్రానికి ఆ వస్తువులు సరఫరా చేయగలదనీ ఆయన తెలిపారు.

సదరన్ ఎక్స్‌ప్రెస్ రద్దు

న్యూఢిల్లీ, నవంబరు 3 : రేపక్కడనుంచి బయలుదేరవలసి ఉన్న సదరన్ ఎక్స్‌ప్రెస్ రద్దు అయినదని, ఉత్తర రైల్వే విడుదలచేసిన పత్రికాప్రకటన తెలుపుతున్నది.

అయితే మద్రాసు పోయే వె.టి. ఎక్స్‌ప్రెస్, జనతా ఎక్స్‌ప్రెస్ న్యూఢిల్లీనుంచి యథాప్రకారము బయలుదేరుతాయనిఆ ప్రకటనలో పేర్కొనటం జరిగింది.

మద్రాసులో తుఫాను భీభత్సం: నౌక ధ్వంసంకాగ 26 మంది మృతి

రైళ్లరాకపోకలకు అవరోధం: విద్యుచ్ఛక్తి బంద్ : భవనాలు ధ్వంసం

మద్రాసు, నవంబరు 3 :

నేటి తెల్లవారు ఝామునుండి మద్రాసునగరాన్ని పెను తుఫాను ఆవహించింది. మద్రాసు రేవులోవున్న ఎస్. ఎస్. ప్రోగ్రెస్ నౌక ధ్వంసంకాగా 26 మంది నావికా సిబ్బంది మరణించినట్లు భయపడుతున్నారు ఈ నౌకలోని మిగిలిన 14 మంది సిబ్బంది ప్రమాదంనుంచి తప్పించుకున్నారు.

100మైళ్ళ వేగంతో వీస్తున్న గాలులవల్ల రోడ్లపక్క చెట్లు కూలిపోయి, విద్యుత్ తీగలు తెగిపోయాయి తుపానుకారణంగా చెట్లు కూలిపడి ఒకరు, విద్యుత్‌ఘాతంవల్ల ఒకరు మరణించారు.

నగరంలోని పలుప్రాంతాలు జలమయమయ్యాయి. "సెంట్‌థామస్" అనుపత్రికాసంస్థలో కొంతభాగం కూలిపోయింది.

తెల్లవారు జామునుండి నగరంలో పెను గాలులతో కూడిన భారీ వర్షం కురుస్తున్నది. పదకొండు గంటల సమయంలో 100 కిలోమీటర్ల వేగంతో నగరంలో పెను గాలులు వీస్తున్నాయి.

నాడుట్నానికి 230కిలోమీటర్లతూర్పున వాయుగుండం కేంద్రీకరించ జడిందనీ, మద్రాసు— కడలూరు మధ్యన తీరప్రాంతాన్ని తుపాను నేటి సాయంత్రం దాటు గలదనీ వాతావరణ పరిశోధన శాఖ తెలియ జేసున్నది.

తెల్లవారుజామున 2 గంటల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం ఫలితంగా నగరంలోని పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. తుపాను గాలి వలన నగరంలో కొన్ని ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి నిలిచిపోయింది.

రోడ్లపై చెట్లు పడి పొయ్యాయి. చెట్లుపడటంతోవిద్యుత్‌తీగలుతెగిపొయ్యాయి. అనేక చోట్ల రాక పోకలను నుల్లించారు.

మద్రాసు రేవుపై ప్రమాద సూచికను ఎగురవేశారు. ఎగువపతులు, దిగువపతులు నిలిపివేశారు.

విద్యా సంస్థలు చాల వరకు మూసివేయబడినవి. పంపుటురోడ్డులోని రెండంతస్తుల భవనం పైభాగం తుపాను గాలులకు విరిగి పడి పోయింది.

తుపాను భీభత్సం వలన మద్రాసు శాసన సభ సమావేశం రెండు గంటల ముందుగానే ముగిసింది. ప్రభుత్వ సచివాలయాలను మధ్యాహ్నం మూసివేశారు

37 వేల టన్నుల ధాన్యం తెచ్చిన నౌక

బొంబాయి, నవంబరు 1: అమెరికానుండి 37 వేల టన్నుల గోధుమలతో "జగ్‌జవాన్" అనే నవుక నేడు బొంబాయి రేవు చేరింది. అమెరికా నుంచి గోధుమలు తెచ్చిన భారతీయ నవుకలలో యింత పెద్ద మొత్తంలో ధాన్యాన్ని ఏ నవుక తీసుకు రాలేదు.

"జగ్‌జవాన్" నవుకను కండ్లా పంపే ముందు నవుకలో బరువు తగ్గించేందుకు 7 వేల టన్నుల ధాన్యాన్ని బొంబాయిరేవులో దింపగలమని నవుకను నిర్మించిన గ్రేట్ యూస్ట్ ఇండియన్ నవుక సంస్థ అధికారులు తెలియచేశారు.

పసికందుల పెన్నెలచిందులు

శ్రీ గిరిజా గైడ్సు

3,4,5 తరగతులకు ప్రతిగైడునందు అన్నిసబ్జెక్టులుండుటాయి!

ఏదో మాప్రతి!

"Revenue Test Part I & Criminal Judicial Test (Andhra Pradesh) Questions/ Answers For All Parts Available. Apply: Account Test Institute, Madras—8."

ఏజెంట్లు కావలెను

శాలువలు, షర్టింగులు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. శాంపిల్సుఉచితము. పెట్టుబడి అవసరములేదు. శాశ్వతమైన రాబడి.
Omi Mills, Ludhiana

ఏజెంట్లు కావలెను

తరన్ ఫినిష్ చేయబడిన కాశ్మీరీటూత్ అమ్ముటకు ఏజెంట్లు కావలెను. మంచిరాబడి. ప్రైజులు అధనం. ఉచిత శాంపిల్సుకు వ్రాయండి. Kashmir Beauty House, P. B. 89, Jullundur-4.

ఏజెంట్లు కావలెను

ఒక్కొక్కటి రు. 145/—వెలగల రోమన్ స్టీవ్ వాచీలను అమ్మి వెలకు రు. 600/— లను పంపాదింపండి. షరతులకు, శాంపిల్ వాచీకై వ్రాయండి:
ROMAR AGENCIES, APT-45) Box 1441. DELHI-6.

ఏజెంట్లు కావలెను

క్షేమమైన సమాలంకరణ వస్తువులు, ఫౌన్ టెన్ పెన్నులు మరియువాటి స్పేర్‌పార్టులు విరాపు నిమిత్తం ఏజెంట్లు కావలెను. [illegible] రు.300 వరకు అడ్వాన్సు కమీషను పద్ధతిన కావలెను. ఉచిత షరతులకు, శాంపిల్ పెట్టునకు వేడి వ్రాయండి.
United India Corp. Seetla (APT), Amritsar.

ఖమ్మం, ఏలూరు, కాకినాడ, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నెల్లూరుప్రజల విలువనుబట్టి

పర్యటన కార్యక్రమము



మీజబ్బులన్నింటికీ కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ

వైద్యవాచస్పతిని సంప్రదించండి

ఖమ్మం : 4 నవంబరు (ఉ. 7.30 నుండి సా. 5.00) మైసూర్ కేఫ్, బస్‌స్టాండ్‌పక్క, పోస్ట్ :166.

ఏలూరు : 5 నవంబరు (ఉ. 7.30 నుండి మ. 2.00) వసంతమహల్ లాడ్జి, పోస్ట్ : 90—ఎ.

కాకినాడ : 6 నవంబరు (ఉ. 7.30 నుండి సా.5.00) మోడరన్ కేఫ్ లాడ్జి, నల్లబాయి వీధి, పోస్ట్ : 261.

విశాఖపట్టణం : 7 నవంబరు (ఉ. 7.30 నుండి సా. 5.00 వరకు) హోటల్ పూటీ, డాబాగార్డెన్స్, పోస్ట్ : 2331.

రాజమండ్రి : 8 నవంబరు (ఉ. 7.30 నుండి సా. 5.00) శాంతినివాస్, బోర్డింగ్ & లాడ్జింగ్, పోస్ట్ : 267.

విజయవాడ : 9, నవంబరు (ఉ. 7.30 నుండి మ. 1.00 మరియు సా. 4.00 నుండి రా. 7.00) వెల్‌కం హోటల్, సుమతి బిల్డింగ్, గాంధీనగర్, పోస్ట్ : 286.

గుంటూరు : 10, నవంబరు (ఉ. 7.30 నుండి సా. 5.00) ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్, పోస్ట్ : 181.

నెల్లూరు : 11, నవంబరు (ఉ. 7.30 నుండి సా. 4.00) శ్రీ కోమలాడ్డి, కేరాబ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ తెలుగుగా పోస్ట్ : 376.

క్షణం కూడ ఆలస్యము కాకుండుటకు వీరు విమానంలో ప్రయాణం చేయుదురు.

పై కార్యక్రమము గుర్తుంచుకొని వారి గొప్ప వైద్య సలహాను పొందండి.

గుండెజబ్బులు * భగందరము * కీళ్ల నొప్పులు * నరములబలహీనత్వము * మూర్ఛ * ఉబ్బసము * జీర్ణశయ వ్యాధులు * అతి మూత్రము * మూలవ్యాధులు * విషరక్తములు * స్త్రీలకుబ్బు * సంబంధవ్యాధులకు ఇతర రకములైన అనేక వివరములకు :
KALPA PHARMACY, Navaratna Chowk, JULLUNDUR CITY
KP-NP-12C

కాజీపేట వద్ద విద్యార్థులపై పోలీసుకాల్పులు: ఆర్గురికిగాయాలు

ప్రదర్శకులరాళ్లవర్షంఫలితంగాఆర్గురుపోలీసులకుకూడాగాయాలు

వరంగల్, నవంబరు 3:

దక్షిణ మధ్య రైల్వేలో ప్రశాంతమైన కూడలి అయిన కాజీపేట సమీపంలో పోలీసు బృందంపై పెద్ద ఎత్తున రాళ్ళవర్షం కురిపించిన విద్యార్థులపై పోలీసులు సమయానికాలం కాల్పులు జరపడంతో ఆరుగురు గాయపడ్డారు.

రాళ్ల వర్షం ఫలితంగా పోలీసు సూపరింటెండెంటు సహా ఆరుగురు పోలీసులు గాయపడ్డారు. కాల్పులలో దెబ్బతిన్న ఆరుగురు విద్యార్థులని చెప్పబడుతోంది. వారిలో అయిదుగురిని వరంగల్ ఎం. జి. ఎం. ఆసుపత్రిలో చేర్చారు.

మిగిలిన వారిని చికిత్స చేసి పంపారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. ఎ. హాలిమ్ ఫోన్ టి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ రీజనల్ ఇంజనీరింగు కళాశాల విద్యార్థులు ఖాజీపేట ఒంక్వస్‌కు సమీపంలోని దుర్గాగేట్ రైల్వే బ్రిడ్జి దగ్గరగుమి కూడారని, పోలీసులు అక్కడకు రాకుండా రోడ్లపై అడ్డంకులు పెట్టిన తర్వాత వారు స్లీపర్లకు నిప్పు అంటించారని చెప్పారు.

పోలీసులు అక్కడకు రాగానే విద్యార్థులు పెద్ద పెట్టున రాళ్లు రువ్వారని, రెండు ప్రభుత్వ జీపులను ధ్వంసం చేశారని అయన తెలిపారు. పోలీసు సూపరింటెండెంటుతో, అర్గురు పోలీసులు కలెక్టర్ కార్యాలయం జవాను గాయ పడ్డారని అయన చెప్పారు.

ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు.

గాయపడిన విద్యార్థులలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఇద్దరు పోలీసులకు కూడాతలపై బలమైన గాయాలు తగిలాయి.

అధికారిత్వాయ ఇక్కడ అందిన వివరాలను బట్టి, సుమారు 200 మంది ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు రైల్వే స్లీపర్లకు తగుల పెట్టిన తర్వాత ఇద్దరు రైల్వే గస్తీ సిబ్బందిని పట్టుకొని ఒక చెట్టుకు కట్టి వారిని కొట్టినట్లు తెలుస్తోంది.

అక్కడికి మొట్టమొదట వచ్చిన ఆర్.డి.ఒ. ను కూడ కొట్టినట్లు తెలుస్తోంది. ఆయన జీపును తగులబెట్టారు. తరువాత చేరుకున్న కలెక్టరు, పోలీసు సూపరింటెండెంట్ ఇద్దరిపైన రాళ్లు విసిరి గాయపర్చారు.

అంతకుముందు హాస్టలులో దాక్కున్న కలెక్టరు, ఎస్.పి. వెడుతున్న జీపుపై విద్యార్థులు కొందరు రాళ్లు విసిరారు.

సామోపాయంవలన ప్రయోజనంలేక పోవటంవలన లాఠీఛార్జీ జరపబడిందనీ, భాష్పగోళాలు ప్రేల్చబడినవనీ, వార్త తెలియచేసింది. చివరికి కాల్పులు జరుపబడినవనీ 6 గురు విద్యార్థులు గాయపడ్డారనీ ఈ వార్త పేర్కొన్నది.

ప్రత్యేక సాయుధ రిజర్వుపోలీసు దళాలు రెండిటిని రాజధాననుంచి వరంగల్లుకు ఈ ఉదయం సత్వరం తరలించటం జరిగింది.

సీలేరులో కాల్పులు

ముగ్గురికి గాయాలు

హైదరాబాద్, నవంబర్ 3:

శ్రీకాకుళం జిల్లాలోని సీలేరులో నిన్న విద్యుచ్ఛక్తి కార్యాలయంపైన దాడి చేసిన గుంపులపై పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా ముగ్గురు గాయపడ్డారు. గుంపులు విద్యుచ్ఛక్తి కార్యాలయం, సిబ్బంది వసతి గృహాలమీదా దాడిచేశారు.

మధులిమాయేపై చర్య తీసుకొనే అవసరం లేదు

హక్కుల సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, నవంబరు 2 : లోక్ సభలో సభాపతిని ఉద్దేశించి ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ మధులిమాయే మాట్లాడిన కొన్ని మాటలు కారణంగా అతనిపై చర్య తీసుకోవలసిన అవసరం లేదనీ, సభాపతి పట్ల అగౌరవ భావం తనకు లేదని శ్రీ లిమాయే సంజాయిషి చెప్పిన మీదట చర్య తీసుకోవటం అనావశ్యకమనీ నేడు లోక్ సభకు సమర్పించిన నివేదికలో హక్కుల సంఘం సిఫారసు చేసింది.

ఆగస్టు 24వ తేదీన శ్రీ లిమాయే సభాపతి నుద్దేశించి ఈ విధంగా అన్నారు : "కాంగ్రెసు పార్టీ నుంచి మీరు రాజీనామా చేయాలి. కాంగ్రెసును మీరు విడిచి పెట్టి దాకా, సభా గౌరవం, హుందాతనం నిలబెట్టటం కష్టం."

ఈ మాటలు తమ పైన ఆరోపణగా భావించి సభాపతి హక్కుల సంఘానికి ఈ విషయం నివేదించారు.

కాంగ్రెసు నుంచి రాజీనామా చేయమనటంలో సభాపతిపైన ఎటువంటి ఒత్తిడి చేయటం తమ ఉద్దేశ్యం కాదని శ్రీ లిమాయే హక్కుల సంఘానికి వివరించారు.

"ఆయన సమర్థనను కూడా నేను అనుమానించలేదు. ఆయన తీర్పులు నష్ట పాతతో కూడుకొని చేయబడినవని సూచించే ఉద్దేశం కూడా లేదు. అని శ్రీ లిమాయే వివరించారు.

కేవలం నియమాలకు సంబంధించిన ప్రశ్న మాత్రమే తప్పకుండా అని హక్కుల సంఘానికి ఆయన స్పష్టపరిచారు.

విదుత్నాం యుద్ధంలో అమెరికా సైన్యం

30 శాతం పాల్గొన్నట్లు ఫ్రెంచి పత్రిక వెలడి

పారిస్, నవంబరు 3 : అమెరికాకు చెందిన మొత్తం సైనిక దళాలలో సూటికి 33 వంతుల మేరకు విదుత్నాం యుద్ధంలో నేరుగా పాల్గొంటున్నదని ఫ్రెంచి అధికార పత్రిక 'నువెల్ డిప్లొమ్ రెవ్యూ పేర్కొంది.

అమెరికకు వచ్చే ఏడాది బడ్జెట్టులో బక్కి విదుత్నాం యుద్ధానికి గాను 1200 కోట్ల డాలర్లు కేటాయించనున్నట్లు ఉంటుందని ఈ పత్రిక అంచనా వేసింది.

వాషింగ్టన్, హవాయ్‌ల మధ్య ఉత్తరాన పడమటింపు పర్లు యూటర్‌లోని ఒక సైన్యాయుధ అమెరికా, విదుత్నాంకు గురయిన్నే అని కాలం కల్గించనని, అమెరికా వ్యూహంలో ఇది పేర్కొన దగిన పరిణామమని ఫ్రెంచి.

ప్రస్తుతం యూరప్‌లో 7000 అణ్వస్త్ర లోడెక్రాఫ్టులు కలవని, 3933లో 1961లో ఈ సంఖ్య 3000 మాత్రమే నని ఫ్రెంచి పత్రిక తెలియ జేసింది.

ఉస్మానియా బృందం చేసమ్మె కొనసాగింపు

ప్రశాంత పరిస్థితి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 3 : విశ్వవిద్యాలయం స్వతంత్ర ప్రతిపత్తిని పరిరక్షించాలన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ ఉద్యోగులు కొనసాగిస్తున్న ఆందోళన నేడు కూడా కొనసాగింది. నేటితో ఇది ఆరవ రోజు. విద్యార్థులు తరగతులకు హాజరు కాలేదు. విధులకు వారు తమ విధులను నిర్వర్తించలేదు.

అంతా ప్రశాంతంగానే ఉంది. సికింద్రాబాద్ కళాశాల ఎదుట గుమిగూడిన వారిని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు.

ఎట్టి అవాంఛనీయ సంఘటన జరుగకుండా నగరం అంతటా సాయుధ పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. సున్నిత్మైన ప్రాంతాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సమ్మెను ముందుగా ఉప సంహరిస్తే విద్యార్థుల కోర్కెలను పరిశీలించడం జరుగుతుందని విద్యార్థి ప్రతినిధి వర్గానికి ముఖ్యమంత్రి చెప్పినందున విద్యార్థులు విశ్వవిద్యాలయం స్వతంత్ర ప్రతిపత్తిని గుర్తించాలన్న తమ కోర్కెను గుర్తించేవరకు నిరవధికంగా సమ్మెను కొనసాగిస్తామని పత్రికా విలేకరులకు చెప్పారు.

పరిస్థితిని తెలుసుకొని భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకొనడానికి సమ్మె చేస్తున్న విద్యార్థి నాయకులు నిజాం కళాశాలలో నేటి సాయంత్రం సమావేశ మవుతున్నారు.

ఉదయం ఎట్టి ప్రదర్శనలు లేవని తెలిసినందున విశ్వవిద్యాలయం ఆవరణకు వచ్చిన విద్యార్థులు ప్రశాంతంగా తిరిగి వెళ్లిపోయారు.

ఉస్మానియా రిజిష్ట్రార్ గృహ నిర్బంధం కొనసాగింపు

హైదరాబాద్, నవంబరు 3 : ఉస్మానియా కొత్త ఉపాధ్యక్షుని కలుసుకోకుండా నిరోధించేందుకు, విద్యార్థులచే 'గృహ నిర్బంధం'లో ఉంచబడిన శ్రీ దేశపాండే పరిస్థితిలో నేడు కూడా మార్పేమీ రాలేదు. టెలిఫోన్ తీగెలు త్రెంచబడే వున్నాయి. ఆయన నివాసం గేట్లకు తాళాలు వేయబడ్డాయి.

నేడు ఆయన యింటికి వెళ్లిన పత్రికా విలేకరులను, అహోరాత్రాలూ ఆ యింటిని కాపలా కాస్తున్న అరడజనుమంది విద్యార్థులు నిరోధించారు. విలేకరులను గుర్తించిన పిదప కాపలా కాస్తున్న అరడజనుమంది విద్యార్థులు నిరోధించారు. విలేకరులను గుర్తించినపిదప విద్యార్థులు విలేకరులను లోనికి పోనిచ్చారు.

తమ బంధువులను చూడ వచ్చినవారికి వెళ్లటానికి కూడా విద్యార్థులు తమను అనుమతించ లేదని శ్రీ దేశపాండే విలేకరులతో చెప్పారు. ఆవరణలో ఏంజరుగుతున్నదో, ఈ గృహ నిర్బంధం ఎప్పుడు అంతమొందుతుందో తమకు తెలియటం లేదని ఆయన అన్నారు.

సుప్రీంకోర్టు తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తరువు

తొలగించాలని పిటిషన్ పెట్టుకొన్నది ఛాన్సెలరు కాదని వివరణ

హైదరాబాద్, నవంబరు 2 : కొత్త ఉపాధ్యక్షుడు నందని స్వీకారం చేయరాదంటూ సుప్రీంకోర్టు జారీచేసిన తాత్కాలిక ఇంజక్షనును తొలగించవలసిందిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఛాన్సలర్ సుప్రీంకోర్టుకు ధరఖాస్తు పెట్టుకొన్నట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్త (పి.టి.ఐ. ద్వారా కాదు) సరికాదని నేడు అధికారయుతంగా తెలియ జేయ బడింది.

ఆ దరఖాస్తు పెట్టుకొన్నది కొత్త ఉపాధ్యక్షుడుగాని ఛాన్సలర్ కాదు. ఛాన్సలరు ఈ విషయంలో ఏమీ చెయలేదు. ఏమీ చేయాలని అనుకోటం గూడాలేదు. అని ఒక పత్రికా ప్రకటన పేర్కొన్నది.

సుప్రీంకోరు తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తరువు గవర్నరు (విశ్వవిద్యాలయం ఛాన్సలరు) కార్యదర్శికి అక్టోబరు 28వ తేదీన మధ్యాహ్నం 12—15 కు అందిందనీ, అంతేగాని సైన్యార్తతో పేర్కొన్నట్టు 11.30కి కాదని తం అధికార ప్రకటనలో వివరించారు.

"పి. ఐ. సి. సమావేశం" వాయిదా సాధ్యంకాదు

శ్రీ ఏ. సి. కి తిమ్మారెడ్డి లేఖ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, నవంబరు 3 :

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి, ప్రత్యర్థి పక్షం నాయకుడు ఎ. సి. సుబ్బారెడ్డి నేడు లేఖ వ్రాస్తూ శ్రీ ఏ. సి. సి. సహచరులను రేపు జరుగనున్న ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం సమావేశానికి హాజరుకమ్మని కోరారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి శ్రీ సుబ్బారెడ్డి తమకు నిన్న వ్రాసిన లేఖకు సమాధానం వ్రాస్తూ పై విషయం తెలియబరిశారు.

ప్రదేశ్ కాంగ్రెసు నాయకులు తమ జవాబులో ఇలా వ్రాశారు : "రెండవ లేఖనాటి, మీ లేఖ నాకు గత రాత్రి 9 గంటలకు అందినది. నిన్నటి పి.ఇ.సి. సమావేశంలో మనం స్థూలంగా కొన్ని నిర్ణయాలు తీసుకోవాలని అనుకున్న సంగతి మీకు జ్ఞాపకం ఉండే ఉంటుంది అని అశిస్తున్నాను".

"మనమంతా మొదట ప్రస్తుత శాసన సభ, శాసనమండలి, పార్లమెంటులోనున్న సభ్యుల అభ్యర్థిత్వం గురించి పరిశీలించాలనుకున్నాము".

"ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి మీరు అడిగిన ఆదరువు సమాచారాన్ని నేడు అందజేయటానికి ఏర్పాటుచేశారు. కాని మీరు సమావేశం ఒక వారం రోజుల్లైనా వాయిదా వేయాలని పట్టు పడుతున్నారు. కాని సంఘం వాయిదాకు అంగీకరించజాలదు. కారణం ఇప్పటికే పి.ఇ.సి. పంపట్టిన సిఫార్సులు పంపడంలో కాలాతీతమైనది."

"నిజానికి పి.ఇ.సి. కార్యక్రమం 20.9.66 సమావేశంలోనే నిర్ణయింపబడినది. కాని దురదృష్టవశాత్తు మీరు సిఫార్సులను పాటించకుండా, స్థూలమైన సూత్రాలనికూడా చర్చించకుండా, సమావేశంనుంచి వెళ్లిపోయారు"

శ్రీ సిద్దారెడ్డి వెళ్లటి

హైదరాబాద్, నవంబరు 3: ఇవేళ సాయంకాలం 4 గంటలకు జరగవలసిన ప్రదేశ్ ఎన్నికల సంఘం సమావేశం రేపు ఉదయం 10 గంటలకు వాయిదా వేయబడిందని ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ శీలం సిద్దారెడ్డి తెలియ చేశారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి విశాఖ పట్నం వెళ్లనందున సమావేశం నేడు వాయిదా పడింది.

లోక సభలో ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, నవంబరు 3 : ప్రశ్నల సమయం దాటిన తర్వాత వాయిదాతీర్మానాలపైన, సావధాన తీర్మానాలపైన చర్చ జరుపరాదని, పార్లమెంటుకార్యకలాపాల సలహా సంఘం చేసిన సిఫార్సులను తిరిగి ఆ సంఘానికి పంపాలని శ్రీ హెచ్.వి. కామత్ ప్రతిపాదించిన తీర్మానమును సభ త్రోసివుచ్చినమీదట నేడు లోక్ సభలో ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు వాకౌట్ చేశారు.

తీర్మానమును 143—31వోట్ల తేడాతో సభవారు నిరాకరించారు.

గుంటూరులో ప్రశాంతత

పౌంజీపథకంలో మామూలు స్థితి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 3 : మహమ్మదీయుల పరిస్థితుల అనంతరం గుంటూరు పౌరజీవితం నేడు ప్రశాంతంగా వున్నది. రాకపోకలు, బజారులు మామూలుగనే మామూలుస్థితికి వచ్చాయి. బస్సులు తిరుగుతున్నాయి. రైళ్లు కూడా నేటిరాత్రి నుంచి మామూలుగా బయలుదేరుతాయని తెలుస్తున్నది. ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకై 20 రోజుల సఫలదీక్ష అనంతరం శ్రీ అప్పుతరావు ముఖ్యమంత్రి స్వయంగా అందజేసిన నారింజరసంతో తమ ప్రాయోపవేశం విరమించారన్న వార్త యిక్కడ హర్షాన్ని కలిగించింది.

గుంటూరులో అగ్నిప్రమాదం

గుంటూరు, నవంబరు 3 : స్థానిక కోబాల్టు పేటలో గతరాత్రి అగ్నిప్రమాదం సంభవించి, మూడు పూరిళ్లు దగ్ధమైనాయి.

ప్రతిపక్షాల ఆందోళనాధోరణి

న్యూఢిల్లీ, నవంబరు2: ఇటీవలకొన్నిప్రతిపక్షాలు సాగించే ఆందోళన దోరణులనుకేంద్ర ప్రభుత్వం జాగ్రత్తగాపరిశీలించటం జరుగుతోందనీ, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు సాగించటం కూడా జరిగిందని నేడులోక్ సభలో దేశీయాంగ ఉపమంత్రిశ్రీ వి.సి. శుక్లా ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా తెలియ జేశారు.

ఈ మధ్య కొన్నిమాసాలలో నిర్వహింపబడిన బంద్ ఉద్యమాలపై ప్రశ్నలకు సమాధానాలు యిస్తూ అవసరమైన విషయాల్లో సలహాలు, సహాయం అందజేయటం జరిగిందని ఉపమంత్రి అన్నారు.

ఏలూరులో పత్రికా ప్రతినిధుల ఇండ్లపై దాడి

ఏలూరు, నవంబరు 3 : ఏలూరులో స్థానిక విద్యార్థులు, మరికొందరు ఇతర వ్యక్తులు పత్రికా ప్రతినిధులు, ఇండ్లపై నేడు దాడులు చేసి రుద్రతాండవ జరిపారు. ఆంధ్రపత్రిక విలేకరి ఇంటిపై వారు దాడి జరిపి, తలుపులను బద్దలుకొట్టి, లోపల ప్రవేశించారు. ఫైపులైటర్ పగులగొట్టారు.

ఏలూరులో అప్పుతరావు దీక్షను తాము సానుభూతిగా చేస్తున్న చర్యల వార్తలు పత్రికలలో పడటంలేదనే ఆగ్రహంతో ఈ పనిచేసినట్లు వాళ్లే అంటున్నారు.

"ఏలూరు, విజయవాడలమధ్య టెలిఫోన్ టెలిగ్రాఫ్ సంబంధాలు పోయాయి" అని ఆంధ్రపత్రిక విలేకరి చెప్పిన వారు వినిపించుకోలేదు.

విజయవాడనుంచి ఏ పత్రిక వచ్చినా ధ్వంసం చేయాలంటే దోపిడీలోనే వారు ప్రవర్తిస్తున్నారు.

నిన్న వెంకట్రావుపేట, నరసింహారావుపేట, రాజాంపేట, మొదలగు ప్రాంతాలలో అల్లర్లు జరిగినవి. సబ్‌డివిజనల్ కార్యాలయంపై దాడి చేసి కొంత నష్టం కలిగించారు.

—:o:—

తాడేపల్లిగూడెంలో అప్పుతరావు సానుభూతి హర్తాళ్

ఏలూరు, నవంబర్ 3 : మర్చంట్స్ చాంబర్ 28—10 66 తేదీగల 3వ నెం. తీర్మానం ప్రకారము విశాఖ ఉక్కు కర్మాగారంకొరకు ఆమరణ నిరాహారదీక్ష పూనియున్న అప్పుతరావు మరియు ప్రత్తి శేషయ్య, గార్ల, సానుభూతి కొరకువిద్యార్థిసంఘం చేయుచున్నఆందోళనను పురస్కరించుకుని 2.11.66 బుధవారం సంపూర్ణ హర్తాల్ జరుపుటకు తీర్మానించి జరిపారు. ఈ హర్తాల్ బంద్‌కు సంబంధం లేదని వాణిజ్యసంఘాల కార్యదర్శి శ్రీ సి.హెచ్. గుప్తేశ్వరరావు తెలియజేశారు.

—:o:—

ఉన్నతస్థాయి నీటిపారుదల సంఘం

న్యూఢిల్లీ, నవంబరు 3 : కేంద్ర నీటిపారుదలశాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు వ్రాత మూలకంగా సమాధానమిస్తూ, ఉన్నతస్థాయి నీటిపారుదల వ్యవహారాల శీఘ్ర సంఘం ఏర్పాటు సూచన పరిశీలనలో కలదని చెప్పారు.

రూపాయి విలువతిరిగి తగ్గించే ప్రసక్తిలేదు

లోక్ సభలో శచీంద్ర చౌధురి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 3 : రూపాయివిలువ ఇంకా తగ్గించే ప్రసక్తి ప్రస్తుతం ఏమీలేదని నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్థికమంత్రి శ్రీ శచీంద్రచౌధురి లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ హేమ్‌బారువా అడిగిన ప్రశ్నకు ఆర్థికమంత్రి సమాధానం యిస్తూ విదేశాలలో రూపాయి విలువను పునఃపరిశీలించమని సూచించిన ప్రపంచబ్యాంకుకు చెందిన బెల్‌సంఘం, రూపాయి విలువను పునఃతగ్గించమని సూచన చేయలేదు అని స్పష్టం చేశారు.

దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగు చేయటానికి బెల్‌సంఘం ఆదిలో ఇచ్చిన సలహా రూపాయి విలువ తగ్గింపు, తిరిగి భారత ఆర్థిక వ్యవస్థను సమీక్షిస్తున్న ఆ సంఘం రూపాయి విలువను ఇంకా తగ్గించమని సలహా ఇచ్చిందా అని శ్రీ బారువా అడిగారు. అలా అయివుంటే, ప్రభుత్వం సలహాను పాటించాలని అనుకొంటున్నదా? అని ఆయన అడిగారు.

ఇది చాల పెద్దప్రశ్న అని ఆర్థికమంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏ సలహాను పాటించలేదు. రూపాయివిలువ తగ్గించటం అనేది ఏ సలహాతోను నిమిత్తం లేకుండా ప్రభుత్వం చేసింది" అని ఆర్థికమంత్రి చెప్పారు.

శ్రీ హెచ్.సి. లింగారెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఆర్థికమంత్రి రూపాయివిలువ తగ్గింపుమూలాన ధరలు పెరిగిన వనటం నిరాకరించారు. ధరలు కొంత పెరిగినమాట వాస్తవమేగాని, రూపాయి విలువ తగ్గింపుతో దానికి ఏమీ సంబంధం లేదు అని ఆయన అన్నారు. రూపాయి విలువ తగ్గింపు ప్రభుత్వం స్వయంగా నిర్ణయించి చేసిన పని, అయితే ప్రపంచబ్యాంకు సలహాలంతకు పూర్వం ఇవ్వటం జరిగిందనీ, ప్రపంచబ్యాంకు, విదేశాలు ఇచ్చిన సలహాలు, వారు చేయగల సహాయానికి సంబంధం ఏమీ లేదని ఆర్థికమంత్రి చెప్పారు.

ప్రాజెక్టులకాని, ఇతర కార్యక్రమాలకు 900 మిలియన్ డాలరుల సహాయం వాగ్దానం చేయబడిందనీ, నిర్దిష్టమైన ప్రాజెక్టులకు యిచ్చే సహాయం గురించి సహాయక దేశాలు పరిశీలించమన్నామనీ ఆర్థికమంత్రి చెప్పారు.

ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచటానికి రూపాయివిలువ తగ్గింపు అనంతరం ప్రభుత్వం ఏమిచర్యలు గైకొన్నదని శ్రీ లింగారెడ్డి ముఖ్యంగా అడిగారు. ప్రభుత్వం తీసుకొన్న చర్యల జాబితాను తెలుపుతూ శ్రీ చౌధురి పారిశ్రామిక ఉత్పత్తి ఎగుమతులు పెంచ దానికి ఆ చర్యలు గైకొనటం జరిగిందని తెలిపారు. ఈ చర్యల ప్రభావం ఆర్థికవ్యవస్థపై ఎలా వున్నదో పరీక్ష చేయటానికి ఇది ఇంకా సమయంకాదు అన్నారు.

రూపాయివిలువ తగ్గింపు తర్వాత ఎగుమతులు పెరుగుతవని ఆశించటం జరిగిందనీ, కాని అందుకు విరుద్ధంగా సబ్సిడీల. తొలగించటంవలన ఎగుమతులు తగ్గిపోయినవనీ శ్రీ హెమామిదాజీ అన్నారు. ఎగుమతుల రంగంలో పరిస్థితి ప్రమాదభరితంగా వున్నది. ప్రభుత్వం యీ విషయంలో ఏమిచర్యలు తీసుకోనున్నది ? అని ఆయన అడిగారు.

ఎగుమతులు రూపాయివిలువ తగ్గింపు అనంతరం కొంతమేరకు తరిగినట్టు ఆర్థికమంత్రి అంగీకరించారు. అయితే పరిస్థితి ప్రమాదకరంగా వున్నదా అనే విషయం అనుకోవటం బట్టి వుంటుంది అని అన్నారు.

ఎగుమతులు పెరగాలనే ఆశయంతో ప్రభుత్వం చర్యలు గైకొంటున్నది. సుంకాల విషయంలో ఉపశమనం కల్గించాలని ప్రయత్నిస్తున్నాం. ఎగుమతిదారులకు దిగుమతుల పరంగా సహాయం అందచేయటానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి అని ఆర్థిక మంత్రి వివరించారు.

—:o:—

మణిపూర్‌లో సాగ విద్రోహుల మంటా

ఇంఫాల్, నవంబరు 3 : మణిపూర్‌లోని ఉక్రుల్ సబ్‌డివిజన్‌లోని కాల్పులవిరమణ శ్రేణిప్రాంతంలోకి వెళ్ళుమనుకొని సాయుధ నాగవిద్రోహులు చొచ్చుకొని వచ్చినట్టు నేడిక్కడ అధికారయుతంగా తెలియవచ్చింది.

నాగాభూమినుంచి మణిపూర్‌కు వెళ్లిన అజ్ఞాత నాగవిద్రోహులు ఉక్రుల్ సబ్‌డివిజన్‌లో ఏకాకిగావున్న పోలీసుస్థావరాలు, గ్రామాణ స్వచ్ఛందదళాల స్థావరాలను ఆక్రమించుకొంటున్నారు. వీరు గ్రామాలనుంచి బలవంతంగా డబ్బు వసూలు చేస్తున్నట్టు తెంగ్నౌపాల్, తమెంగ్లాంగ్ సబ్‌డివిజన్లనుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

తూర్పుపాకిస్తాన్‌లో సైనిక శిక్షణపొందిన ఆర్గురు 50 మంది నాగవిద్రోహులు మణిపూర్‌లో ప్రవేశించారని చర్చాందపూర్ సబ్‌డివిజన్‌కు అధికారయుతంగాఅందినవార్తల వల్ల తెలుస్తున్నది.

న్యూయార్క్ వస్తుమార్కెట్

న్యూ. యార్క్, నవంబర్ 3 :

పారంజి ధర	21.25
ముగింపు ధర	•

మద్రాసులో తుఫానుభీభత్వం

(1 వ పేజీ తరువాయి

సహాయక దళాలు తరలి వెళ్లాయి.

మద్రాసు రేవులో ఉన్న 'పెనాసులియన్' నౌక "ప్రైగ్రెస్" పెను గాలి వలన కొండకు వెళ్లి ఢీకొని రెండు ముక్కలుగా పగిలిపోయింది.

నౌకా సిబ్బందిలో అందరూ క్షేమంగా ఉన్నారు. ఇతర వార్తల ప్రకారం సిబ్బంది యింకా నౌక బయటకు వచ్చే ప్రయత్నంలో ఉన్నారు. సముద్రం భీకరంగా ఉండటం వలన గీతకులు నిరుపయోగం అయినవి.

రేవుకు దక్షిణభాగాన ఉన్న "మేరీహూలా" అనే మరొక నౌక కూలి పోయింది. నేటి ఉదయం నుండి తమకు సహాయం కావాలని నౌక అధికారులు పర్మిషనిచ్చి పంపుతూనే ఉన్నారు.

రెండు నౌకలలో గల ఫైరింజన్ కమ్యూనికేషన్లు తెగి పోయినట్లు అధికారులు పేర్కొన్నారు.

గంటల పంచాంగం

శ్రీ పరాభవనామ సం. ఆశ్వయుజ బ. షష్ఠి 1966 సం. నవంబరు 4 శుక్రవారం శుక్ర: షష్ఠి: సా. 5.52, పు.శ్వసు: రా. 11.20, వర్జ్యం: ప. 11.27 మొదలు 1.2 వరకు.

1966 సం. నవంబరు 5 శనివారం శని : సప్తమి : సా. 4.32, పుష్యమి : రా. 10.38, వర్జ్యం: ఉ. 7.05 మొదలు 8.39 వరకు.

ఆంధ్రపత్రిక

లారులేయని యొనరించిన
నరవర యుత్రియము తన మనంబునకు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ పరాభవనామ సం. ఆశ్వయుజ బ. షష్ఠి శనివారం

ఐదవ ఉక్కు కర్మాగారం - 2

ఐదవ ఉక్కు కర్మాగారం ఎక్కడనెలకొల్పాలి అన్న చిన్న విషయాన్ని నిర్ణయించడంలోగల ఆలస్యాన్ని లోతుగా పరిశీలించి చూస్తే బహువిషయాలు వ్యక్తం అవుతాయి. ఇక్కడ రాష్ట్రాల దారి రాష్ట్రాలదికాగా, కేంద్రానికి దారీ తెన్నూ కనిపించని పరిస్థితి ఒకటి ఏర్పడినట్లు గోచరం అవుతున్నది. దేశంలో ప్రణాళికా పద్ధతి కేంద్రాయత్తం అయిన విషయం ఉన్నది. సాంకేతిక ఆర్థిక ధర్మరీత్యా కేంద్ర రంగం తాలూకు భారీ పరిశ్రమల స్థాపన ఒక పద్ధతిలో ఉన్నట్లయితే అప్పుడు జరిగే నిర్ణయాలలో ఇప్పుడు జరుగుతూ వస్తున్న జంఝాటం అనవసరం. విచిత్రం ఏమంటే ఇప్పటికూడా కేంద్రం తనబాధ్యతలను రాష్ట్రాలకు వదలి పెట్టగా ఆ రాష్ట్రాలలో తగాదాలు ఏర్పడి, విపరీత పరిస్థితులు సంభవించడం, తత్ఫలితంగా అభివృద్ధి పనులు కుంటుపడటం, ఆలస్యం కావడం జరుగుతున్నది.

ఇందుకు ఉక్కుకర్మాగారం ఒక్కటే తార్కాణం కాదు నదీజలాల తగాదా మొదలైన వాటిని ప్రదర్శించవచ్చు. ఈ తగాదాలలో వ్యక్తం అవుతున్న మనస్తత్వంలోగాని, ఆలోచనా ధారలోగాని, ధైర్యము, స్థిమిత విచారము, దృఢధృతి, గోచరం కావడంలేదు. ఏమి చేస్తే ఏమి అవుతుందోఅన్నభయంమాత్రం గోచరం అవుతున్నది. ఈ ఉక్కు కర్మాగారం వ్యవహారంలో ఈ రకమైన మనస్తత్వం వ్యక్తం అవుతూ వచ్చింది. విశాఖపట్టణంలో ఆ కర్మాగారాన్ని నెలకొల్పుతాము అంటే మద్రాసు, మైసూరులు ఏమన్నా అనుకొంటాయేమో, ఏమన్నా చేస్తాయేమో అన్నభయము, ఆదుర్దా ఇప్పటి ఉన్నాయి. అసలు ఇటువంటి ఆలోచన ఎందుకు చేయాల్సివస్తున్నది? కాల్పాకంలో అణువిద్యుత్ కర్మాగారం పెడుతున్నారు దానిని నెలకొల్పేందుకు ఆంధ్రప్రదేశ్ లోను, మైసూర్ లోను కూడా స్థలాలు అన్వేషించారు చివరకు మద్రాసు రాష్ట్రంలో కాల్పాకంలో పెట్టడం బాగుంటుందని అనుకొన్నారు ఆ నిర్ణయం అట్లా జరిగినందుకు ఆంధ్రప్రదేశ్ లోని వారుగాని, మైసూరులోనివారుగాని ఆందోళన చేశారా? అక్కడ కి ఆదుర్దా ఈ ఉక్కు కర్మాగారం వద్ద ఎందుకు వచ్చింది? ఒక్క ప్రాజెక్టుస్థాపనను గురించి సాంకేతికులు, నిపుణులు చెప్పినదానిని బట్టి అధికారంలో ఉన్నవారు వ్యవహరిస్తే ఏమిజరగదు. కాని అవ్యవహారంలో రాజకీయాలను దూర్చి, ఆయా రాష్ట్రాలకు తారతమ్యస్థితి తలపెట్టి విచారణ విచక్షణ చేసివప్పుడు సమస్యలు ఎర్పడు తున్నాయి.

నిజంగా కేంద్రం బలంగా ఎటిష్టంగా యూనిటీ రాజ్యాంగ పర్యాసికి, ఏకాకార ప్రణాళికా అభివృద్ధి సాధనకు అనుకూలమైన ధృతితో వ్యవహరించగలిగితే దేశంలో ఇటువంటి పరిస్థితి ఏర్పడుతుందా? ప్రజలలో మనస్సంబంధమైన ఉద్రేకాలు ప్రబలిలవి క్రియారూపంలో విపరీత పరిణామాలకు దారి తీసే పరిస్థితి ఏర్పడుతుందా? ఇప్పట కేంద్రం బలహీనం కావడం, రాష్ట్రాలబలం హెచ్చడం, ఆ రాష్ట్రాల మధ్య సంవాదం లేకపోవడం మొదలైన కారణాలు ఇటువంటి విపత్కర పరిస్థితులను దేశంలో సృష్టించి ఆరాధకశక్తుల విజృంభణానికి ప్రోత్సాహాన్ని కల్పిస్తున్నాయి మరి కేంద్రం ఇట్లా ఎందుకు బలహీన పడుతున్నది? ఇందుకు కారణాలు ఏమిటి? ఇట్లా ఆలోచిస్తే కూడా అంతా కాంగ్రెసు పార్టీ, కాంగ్రెసు నాయకత్వంలో అధికంగా బాధ్యత భరించవలసి ఉంటుంది.

దేశంలో ప్రధాన మంత్రిని అంటూ నిర్ణయించవలసి వచ్చినపుడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ప్రాధాన్యం పోయి. ఆ పార్టీ అధికారాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు, ముఖ్యమంత్రులు పుచ్చుకొనడం జరుగుతున్నది. మరి దేశంలోప్రభుత్వం ప్రధాన మంత్రి మీద ఆధారపడి ఉంటున్నప్పుడు అచ్చట రాష్ట్ర ముఖ్యమంత్రులకు, కాంగ్రెసు అధ్యక్షులకు అధిక ప్రాధాన్యం ఏర్పడి పోయినప్పుడు ప్రధాన మంత్రి స్వయంగాను, కేంద్ర ప్రభుత్వం బలంగాను వ్యవహరించడం ఎట్లా జరుగుతుంది? ఇప్పట ప్రజా స్వామ్యంలో పార్టికి, ప్రభుత్వానికి ఉండవలసిన తేడా రహితం చేయబడుచున్నది. దీని అర్థం ఏమో విశేదం చేయవలసిన పనిలేదు ఇందు మూలంగా పార్టీలోనే గాదు, రాష్ట్రాలలో ఎలుకుబడిగల రాష్ట్రాలు తమ చిత్తం వచ్చినటు వ్యవహరించగల అవకాశం కూడా ఏర్పడిపోతుంది. దాని విపరీత పరిణామ

దేశంలో అసమ అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో వివాదాలు, రాష్ట్రాల మధ్య పరవరవలు, ప్రజలలో ఆందోళన చేస్తే గాని పనులు జరగవన్న మనస్తత్వము కూడా ఇందు మూలంగానే ఏర్పడి ఉన్నది.

ఈ పరిస్థితి వల్లనే దేశంలో శాంతి భద్రతల సంరక్షణ పెద్ద సమస్య అయిపోతున్నది. ఇప్పుడు కూడా నాయకత్వం తన కీర్తవ్యాన్ని నిర్వహించక పోగా కొన్ని కొన్ని సందర్భాలలో అడ్డుకూడా పడుతున్నది. మరి ఇటువంటి రాజకీయ మైన అండతో ఆందోళనలు రెచ్చిపోక ఏమిచేస్తాయి? ఎవరి ధర్మం వారు, ఎవరి కర్తవ్యం వారు నిర్వహిస్తే, ఇటువంటి పరిస్థితి ఏర్పడదు మన రాష్ట్రంలో కొందరు నాయకులు రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘం 11 వ స్థానం, ఎన్నికల విషయం దృష్టంగా పరిణమించగలదు.

ఆంధ్ర కోస్తాలో తుఫాను ప్రమాదం

పెనుగాలులతో కూడినభారీవర్షం సూచన

మద్రాసు, నవంబర్ 3:

బంగాళాఖాతంలో ఏర్పడిన పెనుతుఫాను మద్రాసుకు ఆగ్నేయంగా 150 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకరించబడినట్లు మీనంబాకం వాతావరణ పరిశోధన కార్యాలయం నేడు జారీచేసిన ప్రత్యేక ప్రకటనలో పేర్కొన్నారు. దీని వలన కోస్తా ఆంధ్రప్రదేశ్ లో రాగల రెండు రోజుల్లో భారీ వర్షాలు కురువగలవట.

కోస్తా జిల్లాలైన దక్షిణ ఆర్కాట్, నెల్లూరు, నెల్లూరు, పాండిచ్చేరిలో పెనుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. పెనుగాలులు గంటకు 100 కిలో మీటర్లకు పైగా వీచగలవట.

మద్రాసులో యితర కోస్తా జిల్లాలు, గుంటూరుజిల్లాలోను నేడు పెను తుఫాను సూచనలు కనిపిస్తున్నాయి.

ఆంధ్ర కోస్తాలో నేడు సముద్రం భీభత్సంగా ఉంటుందట.

పంజాబ్ మంత్రివర్గ విస్తరణ

ఢిల్లీలో ముసాఫిర్ చర్చలు

చండిఘర్, నవంబర్ 3—నవంబరు నాలుగవ తేదీ పంజాబు ముఖ్య మంత్రి శ్రీ ముసాఫిర్ ఢిల్లీ నందర్శించిన అనంతరం పంజాబు మంత్రి వర్గంలో మరొక మంత్రిని ఇద్దు మంత్రిని చేర్చుకొనగలమని మంత్రివర్గ ప్రతినిధి ద్వారా తెలుస్తున్నది.

పంజాబు వ్యవహారాలు గురించి, అకాలీ చర్యలను గురించి శ్రీ ముసాఫిర్ ఢిల్లీలో అగ్రనాయకులతో చర్చలు జరుపగలరట.

యంలో చూపిన ఉత్సాహాన్ని, క్రియా మానవత్వాన్ని, ఉక్కు కర్మాగారం ఉద్యమం అంటూ ఏర్పడినప్పుడు దాన్ని సర్దుబాటు చేయడంలో చూపించలేక పోవడాన్ని ఒక ఉదాహరణగా చెప్పవచ్చు.

ఈ విషయం అంతా ఇట్లా వున్నట్లు గోచరం అవుతున్నదంటే దీని అర్థం ఏమిటి? మన దేశాన్ని పరిపాలించు కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెసు నాయకులు తమ బాధ్యతను సరిగ్గా నిర్వహిస్తున్నారని గాని, ఇతర రాజకీయ పక్షాలు కూడా ప్రజా స్వామ్యం అభ్యున్నతికి కృషి చేస్తున్నాయని కాని, అనగలమా?

అధికార పక్షమూ, ప్రతిపక్షాలు తమతమ బాధ్యతలను సుష్టుగా గ్రహించి వ్యవహరిస్తున్నాయని అనగలమా? పంజాబు హర్యానా రాష్ట్రాలలో మంత్రివర్గాలఏర్పాటునుచూస్తే కాంగ్రెసు ఏమైపోతున్నదా అన్న విచారం కలుగుతున్నది. 3 4 ఓట్లను కూడకట్టుకు రాగల ప్రతిఒక్కరికి మంత్రి పదవిఇస్తేగాని పార్టిని కూడగట్టుకొనిరాగల పరిస్థితి అక్కడ ముఖ్యమంత్రికి లేకపోయిందంటే మరి ఏమనాల్సిఉంటుంది? దాన్ కమిషన్ నివేదికలో పేర్కొనబడిన వ్యక్తులకుకూడా మంత్రి వర్గంలో స్థానం ఉన్నదంటే ఏమి చెప్పాలి? ఇక్కడ నీతి గాలికి వదలివేయ బడుతున్నది అనుకోవలసి ఉంటుంది. అవకాశవాదంతో ఇంకా ఓట్లు సంపాదించడం అవుతున్నది. ఈ సందర్భం ఇట్లా వున్నప్పుడు నాయకులు పట్టి ధర్మోపన్యాసాలతో తృప్తి పడుతున్నప్పుడు దేశంలో పరిస్థితులు ఎట్లా రూపు దాల్చుతాయి? ఎటువంటి పరిస్థితులు ఏర్పడిలాయి? ఒక్కసారి దేశాన్ని అట్లా చూస్తే సర్వమైన పరిస్థితులు ఏమో, ఆ లక్షణాలు ఏమో కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయి. అధికారంలో ఉన్న పక్షం ఈ పరిస్థితిని గమనించి సరిగ్గా వ్యవహరించకపోతే అది వారికే గాక, దేశానికి కూడా దురదృష్టంగా పరిణమించగలదు.

వెనకబడిన తరగతులకు కళాశాల సీట్లు

సుప్రీం కోర్టుకు అప్పీలు చేయాలని నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 2: వైద్య కళాశాలల్లో వెనుకబడిన తరగతులకు సీట్ల కేటాయింపు చెల్లనేరదన్న హైకోర్టు తీర్పుపై రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీలు చేయాలని ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గం నిర్ణయించుకున్నది.

సంయుక్త సహకార వ్యవసాయ సంఘాల సభ్యులను స్థాపింపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజును మినహాయించడం మంత్రివర్గ సమావేశం నిర్ణయించినది.

ఆయా ప్రాంతాలలో అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కాపాడేందుకు స్థానికనాయకులతో ప్రజలకు సన్నిహిత సంబంధం అభివృద్ధి అయ్యేలా చూడాలని మంత్రివర్గం నిర్ణయించింది.

ఈ సమావేశంలో ఇంకా, మదనమ్గాల కేటాయింపుపై విపులమైన చర్చ జరిగింది.

ఈ విషయంపై సమగ్ర పరిశీలన అనంతరము తిరిగి నిర్ణయానికై ఆలోచించాలని మంత్రివర్గం నిశ్చయించినట్లు అధికార ప్రతినిధి తెలియజేశారు.

—o:o—

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల కార్యక్రమం

హైదరాబాద్, నవంబరు 3: వచ్చే సార్వత్రిక ఎన్నికలకు రాష్ట్రంలో పోలింగ్ కార్యక్రమం ఫిబ్రవరి 22వ ఆదివారం అయిన 26 తేదీకి పూర్తి అవుతుంది. పోలింగ్ మాత్రం మూడు రోజులే. రోజు విడిచి రోజు 22, 24, 26 తేదీలలో జరుగుతుంది. పోలింగు కార్యక్రమంలో ఒక ముఖ్య విశేషం ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గానికి ఒక రోజున పూర్తి పోలింగు జరుగుతుంది. అయితే భద్రాచలం పార్లమెంటరీ నియోజకవర్గం నాల్గు బిల్లాలకు సంబంధించి ఉండటంచేత అక్కడ ఒకరోజున పూర్తికాదు. మొత్తం రాష్ట్రంలో 287 అసెంబ్లీ నియోజకవర్గాలలోను 41 పార్లమెంటరీ నియోజక వర్గాలున్నవి.

ఫిబ్రవరి 22వ తేదీన 107 అసెంబ్లీ నియోజకవర్గాలలో, 24వ తేదీన 58 నియోజకవర్గాలలో, 26వ తేదీన 122 నియోజకవర్గాలలోను పోలింగు జరుగుతుంది.

—o:o—

బిక్కవోలు స్టేషన్ భవనం దగ్ధం

దుండగుల చర్య

హైదరాబాద్, నవంబరు 3 : దక్షిణ మధ్యరైల్వేలోని విజయవాడ డివిజన్‌కుచెందిన బిక్కవోలు రైల్వేస్టేషన్ భవనాన్ని దుండగులు నేడు తగులబెట్టారు.

స్టేషన్‌లోని సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్ పరికరాలను కూడా వారు ధ్వంసం చేశారని, దక్షిణమధ్యరైల్వే అధికారులకు నేటిసాయంత్రం అందిన వర్తమానం తెలుపుతున్నది.

అజంపాడు స్టేషన్‌లో కూడా రైల్వే ఆస్తులకు నష్టాలు నష్టం కలిగించినట్లు వార్తలు వచ్చాయి.

హౌరా-మద్రాస్ మెయిల్ రద్దు

కలకత్తా, నవంబరు 3 : ఆంధ్రప్రదేశ్ లోని కొన్నిప్రాంతాలలో పరిస్థితి లుండ ఉద్రిక్తంగానేవున్న కారణంగా, హౌరా—మద్రాసు మెయిల్‌ను రద్దు చేస్తున్నట్లు నార్త్ ఈస్టర్న్ రైల్వే అధికారులు ప్రకటించారు.

హౌరా—మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్, హౌరా—మద్రాస్ ఎక్స్‌ప్రెస్‌లు బరంపురం దాకా వెళతాయనీ, అక్కడి నుంచి తిరుగు ముఖం పడతాయనీ ఆ ప్రకటనలో పేర్కొనబడింది. పూరీనుంచి హైదరాబాద్ వెళ్లే ఎక్స్‌ప్రెస్, పాసింజర్ రైళ్లు కూడా రద్దయినాయి.

కొత్తగూడెం ధర్మల్ కేంద్ర ప్రారంభోత్సవం వాయిదా

హైదరాబాద్, నవంబరు 3 : ఈ నెల ఇరవై తేదీన జరగవలసిన కొత్తగూడెం ధర్మల్ కేంద్రం మొదటి విభాగం ప్రారంభోత్సవం నవంబర్ మూడవ వారానికి వాయిదా పడింది. రాకపోకల సదుపాయాలు చేయడానికి ఈ వాయిదా పడడం జరిగింది.

ఉస్మానియా విద్యార్థుల విభేదాలు పరిష్కారం

సంఘటితంగా సమ్మె కొనసాగింపునకు నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 3 : ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల సంఘానికి చెందిన ఉభయబృందాలవారు నేటిరాత్రి నిజాం కళాశాలలో సమావేశమై, అపోహలపై ఉత్పన్నమైన విభేదాలను విస్మరించి విద్యార్థుల కోరికలను సాధించేందుకు కలసికట్టుగా పోరాటం సాగించాలని ఏకగ్రీవంగా నిర్ణయం చేశారు.

సమావేశానంతరం ఈ విషయాన్ని విలేకరులకు, రేపు విద్యాప్రాంగణంలో రాష్ట్ర సచివాలయంముందు విద్యార్థుల జట్టు జట్టుగా 24 గంటల నిరాహారదీక్ష జరపాలని కూడా నిర్ణయించటం జరిగిందని, విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వరరావు పత్రికా విలేకరులతో చెప్పారు.

మొదటిజట్టు నిరాహారదీక్ష ప్రారంభించటానికి ముందుగా, రేపు మధ్యాహ్నం 11.30 గంటలకు నిజాం కళాశాల నుంచి సచివాలయానికి విద్యార్థుల పూర్లేగింపు జరుగుతుందని ఆయన చెప్పారు.

నిజాం కళాశాలవద్దకు చేరుకొని, శాంతియుతంగా పూర్లేగింపు జరపవలసిందని, శ్రీ వెంకటేశ్వరరావు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల కోరికల్లో మార్పేమీ లేదని చెబుతూ, ఆ కోరికలు తీరేవరకూ సమ్మె కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఎట్టి కన్ఫ్యూజన్ జరగకుండానే సికింద్రాబాద్ కళాశాల విద్యార్థులపై నేటి ఉదయం "పోలీసులు జరిపిన అత్యాచారాలను" నేటి సమావేశం ఖండించింది.

శాంతియుతంగా పూర్లేగింపు జరపటానికి సహకరించవలసిందనీ, క్యాంపుదోరణిలో పని చేయవలసినీ శ్రీ వెంకటేశ్వరరావు పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

—o:s—

కేంద్ర విద్యా సలహా సంఘం సమావేశం

డిసెంబరు 20, 21 తేదీలలో ఢిల్లీలో ఏర్పాటు

హైదరాబాద్, నవంబరు 3: విద్యాసంఘం సిఫారసులను పరిశీలించేందుకు, కేంద్ర విద్యా సలహాబోర్డు డిసెంబరు 20, 21 తేదీలలో ఢిల్లీలో సమావేశంకానున్నది.

డిసెంబరు 18, 19 తేదీలలో అన్ని రాష్ట్రాల విద్యాశాఖ కార్యదర్శుల సమావేశం జరుగుతుంది. విద్యాసంఘం నివేదికను పరిశీలించి, ప్రతిపాదనను సమర్పించవలసి నదిగా కోరుతూ కేంద్రప్రభుత్వం ఈవరకే ఆరు ఉప సంఘాలను నియమించింది.

ఈ ఉపసంఘాల నివేదికలు విద్యా శాఖా కార్యదర్శుల సమావేశంలోను, కేంద్ర సలహా సంఘం సమావేశంలోనూ ప్రవేశపెట్టబడుతుందని భావించబడుతున్నది.

20 లక్షలకు పైగా ఫోర్డ్ ఫౌండేషన్ గ్రాంట్లు

భారత దేశంలో వివిధ సంస్థలకు లభ్యం: మేధావులకు అవకాశాల కల్పనకు కృషి

న్యూయార్క్, నవంబర్ 3

భారతీయ ప్రయోజనాల సంస్థలకు ప్రభుత్వశాఖలకు 2,014,000 డాలర్ల మేరకు గ్రాంటులను ఫోర్డు ఫౌండేషన్ సంస్థ నిన్న ప్రకటించింది.

వివేకాలలో తర్ఫీదు పొందిన వారు తమ దేశంలోని అభివృద్ధి కార్యక్రమాలలోపాల్గొని పని చేయడానికి మేధావులు విదేశాలకు వెళ్లకుండా అరికట్టడానికి ఈ గ్రాంటులు ఉద్దేశించబడినాయి.

భారతీయ నిపుణులు, భారతీకులు సర్వీసుకు సంబంధించిన సంఘం వారికి 3 లక్షల 50 వేల డాలర్లు లభించింది. విదేశాలలోను వృత్తి శిక్షణ పొందిన వారికి భారత దేశంలో అవకాశం కల్పించడానికి సహాయంగా ఈ మొత్తం ఇచ్చారు.

హౌసింగ్ భాషా ఫెలోషిప్ కౌన్సిల్‌కు 356 వేల డాలర్ల గ్రాంటు లభించింది. విశిష్ట ప్రజ్ఞ గల యువకులయిన భారతీయ విద్యార్థులకు ఆయా రంగాలలో పరిశోధనలు జరుపడానికి అభివృద్ధి చెందడానికి సహాయం చేసే కార్యక్రమం కోసం పై మొత్తం ఉద్దేశించారు.

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ హైదరాబాద్ లోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ ఇంగ్లీషులో ఆంగ్ల భాష బోధకులకు శిక్షణను విస్తరింప చేసే కార్యక్రమానికి తోడ్పాటుగా 357 వేల డాలర్లను మంజూరు చేశారు.

భారతీయ యూజమాన్య సంఘం (అహమ్మదాబాద్) సంస్థ వారి పోస్టు గ్రాడ్యుయేట్ వ్యాపార విద్యా కార్యక్రమానికి 660 వేల డాలర్లు లభించింది.

పరిపాలనా విషయాలు భారతీయ విద్యా సంస్థ: పరిపాలనా సంస్కరణల సంఘం పరిశోధనలకు తోడ్పడడానికి 291 వేల డాలర్లు లభించింది.

భారత దేశంలో లర్నింగ్‌కాపివృద్ధిపై పరిశోధనా కార్యక్రమానికి సహాయ కారిగా అమెరికాలోని హార్వర్డు విశ్వవిద్యాలయానికి 64 వేల డాలర్లు గ్రాంటుగా ఇచ్చారు.

హార్వర్డ్ అభివృద్ధి సలహా సర్వీసు వారి సహకారంతో పరిశోధనా కార్యక్రమాన్ని హార్వర్డ్‌సి గ్రాస్‌మన్ కొనసాగిస్తారు. ఈయనకు భారత దేశంలో సాంకేతిక విషయాల సహాయానికి సంబంధించి ఎనిమిది సంవత్సరాల అనుభవం ఉంది.

ఎం. వి. రాఘవాచారి మృతి

బెంగుళూరు, నవంబరు 3 : రిజర్వుబ్యాంకి మాజీ డిప్యూటీ గవర్నర్, మైసూరు ప్రభుత్వం ఆర్థిక సలహాదారు, కరువుభత్యంపై ఏర్పాటు చేసిన కేంద్రసంఘ సభ్యుడు శ్రీ ఎం. వి. రాఘవాచారి నేటి ఉదయం మరణించారు.

ఆయనకు భార్య, ఏడుగురు కుమార్తెలు కలరు.

ధర్మతేజ వాటాలజప్తు: హైకోర్టు తీర్పు

బొంబాయి, నవంబరు 3 : జయంతి నౌకా సంస్థ మాజీ అధ్యక్షుడు డా. ధర్మతేజకు చెందిన 212472 షేర్లను జప్తు చేయాలని బొంబాయి హైకోర్టు నేడు తీర్పు నిచ్చింది. ఈ షేర్ల విలువ 2 కోట్ల 12 లక్షల రూపాయలు.

డా. తేజ నుండి 31 లక్షల రూపాయల సమాలుకై భారత నౌకా సంస్థ ద్వారా జయంతి నౌకా సంస్థ వేసిన దావాపై న్యాయమూర్తి కె. కె. దేశాయ్ నేడు తీర్పు చెబుతూ యీ ఉత్తర్వు జారీ చేశారు.

అర్జీదారుల కథనం ప్రకారం 1961లో సీస్ బెర్గ్‌సన్ సంస్థ నుండి ఒక నౌక కొనగోలుకు జయంతి నౌకా సంస్థ తరపున డా. తేజ ఒక బస్సుదం కుదుర్చు కొన్నారని తెలుస్తున్నది. ఈ నౌక ఖరీదు 17,10,000 డాలరో 1,10 000 డా. తేజ చెల్లించ వలసి ఉన్నది. మిగిలిన 16 లక్షలు నౌక యజమానుల నుండి అప్పు తీసుకుని, నౌక అర్జీదారుల నుండి రిజర్వేషన్లు డా. తేజ బస్సుదం కుదుర్చుకొన్నారు.

అయితే అటు తరువాత డా. తేజ 1,10,000 రూపాయలు అసలు చెల్లించ వలసి వేయని తెలుస్తున్నది.

నౌక ఖరీదు అలా 16 లక్షల రూపాయలేనని, అయితే తప్పు లెక్కలు వేసి దాని ఖరీదు 17,10,000 రూపాయలుగా డా. తేజ చూపారనీ, అందుచేత 1,10,000 రూపాయలను ఆయన పద్దు సమాలు చేయాలని అర్జీదారు కోరారు.

ఇతర అంశాలపై తదుపరి సమాలుకు రేపు ఆదేశాలు జప్తు చేయాలని అర్జీదారు సెలవు కొన్న ధరఖాస్తును న్యాయమూర్తి ఆమోదించారు.

ఉద్యోగుల పక్షపాత్వ రక్షణ

న్యూఢిల్లీ, నవంబరు 2 : విధులను నిర్వర్తించటంలో చిత్తశుద్ధితో వ్యవహరించే ప్రభుత్వోద్యోగులందరికీ ప్రభుత్వ రక్షణ, సమగ్రత అందించడానికి కేంద్ర ప్రధాన మంత్రి ఇందిరా కార్యదర్శుల సమావేశంలో పునరుద్ఘాటించినట్లు నేటియూగ ఉపమంత్రి శ్రీ వి. వి. కక్కా లోక్‌సభలో తెలియచేశారు.

83 గూడ్స్ రైళ్లు నిలిపివేత

దక్షిణ మధ్య రైల్వేకు రు 14 లక్షల నష్టం

హైదరాబాద్, నవంబర్ 3 : టక్కు ఫ్యాక్టరీకై జరిగిన ఆందోళన ఫలితంగా దక్షిణ మధ్యరైల్వేకు చెందిన 83 గూడ్స్‌రైళ్లు నిలిచిపోయినవని, రైల్వేప్రతినిధి ఒకరు నేడిక్కడ పి. టి. ఐ. విలేఖరితో చెప్పారు.

వివిధ సెక్షన్లలో 14 ప్రయాణికుల రైళ్లు నిలిపివేయబడినవని, ఫలితంగా 2,200 మంది ప్రయాణికులు ఆ యా స్టేషన్లలో నిల్వ పుండిపోయారని ఆయన తెలిపారు.

రైళ్లు రాకపోకలకు కలిగిన అభ్యంతరాలవల్ల, గుడ్లిజమధ్యరైల్వేకు రోజుకు 14లక్షల రూపాయల ఆదాయం నష్టం వస్తున్నదని అయన అన్నారు.

—o:—

హీరాకుడ్ విద్యుత్ ఉత్పత్తిలో కోత

20 శాతం విధిస్తూ ఒరిస్సా ప్రభుత్వం నిర్ణయం

భువనేశ్వర్, నవంబరు 3 : హీరాకుడ్ విద్యుదుత్పాదక కేంద్రం నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో మొదటిసారి 20 శాతం కోతను ప్రవేశ పెట్ట దానికి ఒరిస్సా ప్రభుత్వం నిశ్చయించింది. ఇది వెంటనే అమలులోకి వస్తుందని అధికార యుతంగా తెలియచేయబడింది.

విజయవాడ పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

తెరచారు. సిటీ బస్సులు, రిక్షాలు నడవడం ప్రారంభించాయి. నిన్న రెండు రోజులుగా కరవు అయిన ప్రశాంత వాతావరణం పౌరజీవనం నేటి ఉదయం కన్పించింది. కాని 1—30 ప్రాంతంలో మైదరంతుల రాకడంతో తిరిగి ఒక్కసారిగా వ్యాపారం స్థంభించిపోయింది. పోలీసు అధికారులు దుకాణదారులు దగ్గరకు వచ్చి "మీ దుకాణాలు తెరుచుకోండి! ఎవరూ ఏమీ అనరు! అల్లరిగా మేము అక్కడ వున్నారు కదా" అని అభయ మిచ్చారు. అయినా వ్యాపారస్తులకు మాత్రం ధైర్యం చాలడంలేదు. "పరిస్థితి కార్యరూపంలో దాడిచేస్తే ఎట్టాపోయేది మేము మీకేమి, చేరులో అయిదారు వున్నారు అల్లరిదుకాణాలు లేచిపోవడానికి" అని వారు అంటున్నారు. ఒంటిగంట ప్రాంతంలో అక్కడక్కడా కొన్ని దుకాణాలు మరల తెరిచారు. ఇలా వుండగా శ్రీ లక్ష్మణరావు ఆరోగ్యం పరిస్థితి గురించి కూడా చాలా వైవిధ్య వార్తలు వ్యాప్తిలో వున్నాయి. రేడియోలో వార్తలు వస్తున్న సమయంలో హోటళ్లలో గల రేడియోలన్ని అసంఖ్యాకంగా జనం గుమికూడి ఆసక్తితో వార్తలను వినడం కన్పించింది. ఆ ప్రక్కనే పోలీసు వ్యానులో సాయుధ పోలీసులు అసు జాగ్రత్తలో రామం వుండడం కూడా కన్పించింది.

బస్సులు రాకపోకలు

విజయవాడనుంచి ఈ వేళ ఉదయంనుంచి ముఖ్యమైన మార్గాలలో ఆర్. టి. సి. బస్సులు తిరుగుతున్నాయి. కడపన రెండు రోజుల లోను నిర్మానుష్యంగా వున్న బస్సు స్టాండు నేడు ప్రయాణికులతో రద్దీగా వున్నది.

సినీమాహాలు సిబ్బందికి విద్యార్థులకు కొట్లాట

10 మందికి గాయాలు : లూధియానాలో సంఘటన

లూధియానా, నవంబరు 2 : స్థానిక విద్యార్థులకు, స్థానిక సినిమా హాలు సిబ్బందికి నేడు జరిగిన కొట్లాటలో పది మందికి పైగా గాయపడ్డారు. పోరాటంలో కర్రలు, సోడాబుడ్డి ధారాళంగా ఉపయోగించారు.

బస్సులపై విద్యార్థులు దాడి చేశారనే నేరంపై, అల్లర్లు జరుగుతాయనే అనుమానంతో నేడు బస్సు సర్వీసులు రద్దు చేశారు.

ఒక బస్సు నుండి యిద్దరు విద్యార్థులను బస్సు డ్రైవరు బయటకు గెంటి, వారిని కొట్టారని కళాశాల ప్రధానాధ్యాపకుడు ఆరోపించారు.

ఢిల్లీలో విద్యార్థుల ఆందోళన

బస్సులు రైళ్ళు నిలిపివేత : ఒక బస్సుకు నిప్పు

న్యూఢిల్లీ, నవంబర్ 3: నగరంలో నేడు విద్యార్థులు అనేకచోట్ల బస్సులను నిలిపివేశారు. ఢిల్లీ శివార్లలో ఒకటి అనేచోట ఒక బస్సుకు విద్యార్థులు నిప్పు పెట్టారు.

పాఠశాల పిటుశాలంకు చెందిన 200 మంది విద్యార్థులు బస్సును ఆపి, ప్రయాణికులు దిగమని చెప్పి, సీట్లు బయటకు లాగి నిప్పుపెట్టారు.

బస్సుకు అరిగిన నష్టం అల్పమైనదని పోలీసులు పేర్కొన్నారు.

—o:o—

హైదరాబాద్‌లో విశ్వేశ్వరయ్య విగ్రహం

12 వ తేదీన రాష్ట్రపతిచే ఆవిష్కరణ

హైదరాబాద్, నవంబర్ 3: నవంబర్ 12వ తేదీన డాక్టర్ ఎం. విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఇక్కడ ఆవిష్కరిస్తారు.

ఉదయం విమానంలో ఇక్కడికురాష్ట్రపతి వస్తారు. విమానాశ్రయంనుంచి ఇంజనీర్లు గని స్టిట్యూట్ ఎదురుగా ఉత్సవం జరిగే ప్రాంతానికి వెడతారు.

అదే రోజున సిందు అనంతరం ఢిల్లికి తిరిగి ఆయన వెడతారు.

** దినఫలం **

నూతన వ్యవహారాలకు : నవంబరు 4 శుక్రవారం సాయంత్రం 5—52 వరకు తిథి పంచదికాదు. తర వాత పంచిది. నక్షత్రం పంచిది. 5 శనివారము సాయంత్రం గం. 4—36 వరకు తిథి పంచిది. తరువాత పంచిదికాదు. నక్షత్రం పంచిది.

(ప్రయాణాలకు : నవంబరు 4 శుక్రవారం సాయంత్రం గం. 5—52 వరకు తిథి పంచిదికాదు. తరువాత పంచిది. నక్షత్రం పంచిది. (అంబయోగం పంచిదికాదు.) 5 శనివారము సాయంత్రం గం. 4—36 వరకు తిథి పంచిది. తరువాత పంచిదికాదు. నక్షత్రం పంచిది. (మిత్రయోగం పంచిది.)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం : నవంబరు 4—(గురుబలం అనుకూలంగా ఉంది. వృత్తివ్యాపారాల్లో ఇది వరకు ఏవో కారణాలవలన ఆగిపోయిన వ్యవహారాలను ఇప్పుడు లాభదాయకంగా పూర్తిచేయగలరు. సాహసముతోకూడ

ప్రణాళిక ప్రధాన కార్యక్రమాల రచనలో అభిప్రాయ భేదాలు

న్యూఢిల్లీ, నవంబర్ 30:

చతుర్థప్రణాళిక తాలూకు ప్రధాన కార్యక్రమాలను రూపొందించటంలో అధికారులు ప్రకటిస్తున్న పుష్టిగా లభ్యమైన లేఖా ఉన్నట్టు అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది

విదేశ దేశాల నుండి విదేశీ పోటీదారులతో పోటీలో ఎంతవరకు నిలుస్తుందో తెలియనంత వరకు నిరవధికంగా ప్రణాళిక ప్రధాన కార్యక్రమాలను రచించుకోవటం సాధ్యం కాదని పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రధాన కార్యక్రమాలను రచించుకునే పద్ధతిని నిర్ణయిస్తున్న అధికారులు పోటీ ఉద్యమం ప్రారంభానికి వేగి పుడుకుండానే వ్యవసాయం, కుటుంబ నియంత్రణం, సామాజిక విద్యుదుత్పత్తి వంటి ప్రణాళికలోని భాగాలపై ఏది ప్రాధాన్యం కావాలి అంటున్నారు.

కాని ఖరీదైనవిగా ఈ అంశాలకు ప్రాధాన్యం ఉన్నట్లయితే నిర్ణయించుకుంటేనేకాని ఈ అంశాలలో ఏ రకంకూడా ఖరీదుగలవి ఇరవైలు పొందక పోయినట్లు అభిప్రాయపడుతున్నారు.

భారత్‌కు ఎక్కువ ఖరీదు లభించే ఖరీదైన రకాలు ప్రధానం, కుటుంబ నియంత్రణకు ప్రాధాన్యత ఉన్నట్లయితే నొక్కి చెబుతూ వచ్చారు. కాని ఈ ప్రభుత్వానికు ఎగుమతి పరికరాలను పుష్కలత్తి చేసే పరిశ్రమలను పరిశీలించి ప్రణాళికను సమ్మిళితంగా చక్కగా పదవచ్చును.

ప్రపంచ బ్యాంకు బృందం ప్రస్తుతం ఢిల్లీలో పర్యటిస్తున్నది. ఈ బృందం ప్రణాళికా సంఘం వారితో విభిన్న మంత్రిత్వ శాఖకు చెందిన అధికారులతో మంతనాలు జరుపుతుంది. ఈ వ్యవహారం చాలవరకు ప్రపంచ బ్యాంకు బృందంపై ఆధారపడి వున్నది.

ప్రయోజనాలు పెట్టుబడికి ప్రోత్సాహం ఉన్నట్లయితే న్యూఢిల్లీ తగినన్ని సౌకర్యాలను కలుగించడం లేదని ప్రపంచ బ్యాంకు అంటున్నది. ప్రభుత్వ రంగంలోని ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఉన్నట్లయితే ప్రపంచ బ్యాంకుకు సిద్ధంగా లేదు.

అంతేకాకుండా ఎరువుల ఫ్యాక్టరీలను నెలకొల్పటానికి విదేశీ ప్రయోజన సంస్థలకు మరికొన్ని వరుసాయాలను కలిగించాలని ప్రపంచ బ్యాంకు ఇంకా ప్రభుత్వాన్ని పట్టి చేస్తూనే వున్నది.

న్యూఢిల్లీ ప్రపంచబ్యాంకు, ఇతర బృందాలతో మాచించిన సూచనలను అనుసరిస్తే తన అభివృద్ధి కార్యక్రమాలలో కొన్నింటిని తగ్గించి కొన్ని వాటిపైన మాత్రమే [illegible] ప్రాధాన్యం కాదని భావించేందనిభక్తదినవుణులు అంటున్నారు.

కాంగ్రెసు, ప్రణాళికా సంఘంలోని కొంత మంది పదవీధికారులు చతుర్థ ప్రణాళికను అమలు చేయటానికి ప్రధాన కార్యక్రమాలను రూపొందించుకునే పద్ధతిని గట్టిగా వ్యతిరేకిస్తున్నారు.

పోటీ పరీక్షలు ఆధారంగా ప్రమోషనులు

నెల్లూరుజిల్లా ఎన్ జి ఓల వారిక మహాసభలో జిల్లాకలెక్టర్ సూచన

నెల్లూరు, అక్టోబరు 30 : నెల్లూరు జిల్లా ఎన్.జి.ఒ.ల వార్షిక మహాసభకు కలెక్టరు శ్రీ ఎన్. మురళీధరరావు నేడు ఆవరణ హాలులో ప్రారంభోత్సవం చేశారు.

సభకు రాష్ట్ర ఎన్.జి.ఒ.ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు అధ్యక్షత వహించారు. శాసనసభ్యులు శ్రీ ఆనం సంజీవరెడ్డి ఉపన్యసించారు.

15 రోజులనుంచి విశాఖలో అయిదవ ఉద్యోగ కర్మాగారం ఏర్పాటు గురించి సాగుతున్న ఆందోళనను ప్రస్తావించి శ్రీ శ్రీరాములు కేంద్రప్రభుత్వం ఏమిచేస్తుందో ఆగి చూడాలని అన్నారు. ఆంధ్రప్రాంతం కూడ దేశంలో ఒక భాగమనే విషయం భారతప్రభుత్వం గుర్తించాలని ఆయన అన్నారు. ప్రతి విషయంలోను ఆంధ్రులు త్యాగం చేయవలసి వస్తోందని ఇట్టి పరిస్థితి ఇంకా ఎంత కాలం కొనసాగనిస్తారో తెలియదని ఆయన అన్నారు.

పే కమీషన్ నివేదిక ఇప్పుడిప్పుడే రాగం దన్న ఆశలేదని ఆయన అన్నారు.

కలెక్టరు శ్రీ మురళీధరరావు ఎన్.జి.ఒ.ల కోర్కెలపట్ల తమ సానుభూతి వ్యక్తం చేశారు. శ్రీ మురళీధరరావు కొంతకాలం పే కమీషన్ కార్యదర్శిగా పనిచేశారు. పోస్టు క్రెడిట్సు బాగా ప్రయోజనకరంగా పనిచేస్తున్నవి ఆయన అన్నారు. ప్రమోషన్ పద్ధతిలో గొప్ప హర్షధ్వనులగలని పేర్కొన్నారు. పుస్తకాలు తరగతులు నిర్వహించి ప్రమోషను పోటీ పరీక్ష ఆధారంగా జరగాలని ఆయన పేర్కొన్నారు. గూడూరులో ఎన్.జి.ఒ. లకు ఒక భవనము నెలకొల్పగలమని, అది అందరివైన స్థలమని ఆయన పేర్కొన్నారు.

దేశంలో అధిక ధరలు కారణంగా అన్ని చోట్లా ఆందోళనలు జరుగుతున్నవని ఆయన చెప్పారు.

జిల్లా ఎన్.జి.ఒ.ల సంఘం అధ్యక్షులు శ్రీ సుందరరావయ్య తమ ప్రసంగంలో ఉద్యోగ నియమాలు అనేకమైనవి ప్రభుత్వోద్యోగులకు రక్షణ కల్పించాలని సూచించారు. సహకార సంస్థలు బాగా పనిచేయటంలేదని విమర్శించారు.

కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి ఎందరు సమర్పణ చేశారు.

1965 శంకర్స్ అంతర్జాతీయ బాలల పోటీ ఫలితాలు

ఉత్తమచిత్రలేఖనానికి అర్జెంటైనా బాలికకు రాష్ట్రపతి స్వర్ణపతకం

న్యూఢిల్లీ, అక్టోబరు 30 : ప్రసిద్ధ వ్యంగ్య చిత్రకారుడు శంకర్ ఏటా నిర్వహించే అంతర్జాతీయ బాలల చిత్ర రచన, రచన పోటీలో 1965 వ సంవత్సరానికి అర్జెంటీనా వాకు చెందిన 13 ఏండ్ల బాలిక లిండా టిగా స్టర్డిక్ రాష్ట్రపతి స్వర్ణ పతకం అభించింది. ఉత్తమ చిత్ర రచనకు ఈ బహుమతి లభించింది.

అత్యుత్తమ వ్యాసరచనకు ఉపరాష్ట్రపతి సర్ణ పతకం 13 సంవత్సరాల న్యూజిలాండ్ బాల డుమోనీకోల్‌కు లభించింది.

మొత్తం బహుమతులు 24 ఈ దినుస దేశాలకు లభించినవి. ఆస్ట్రేలియా 1, ఎస్టోనియా 2, సిలోన్ 1, చెకోస్లవేకియా 1, కొలంబియా 1, ఫ్రాన్స్ 1, తూర్పు జర్మనీ 1, పశ్చిమ జర్మనీ 1, హంగరీ 1, ఇటలీ 1, జపాన్ 2, జపాన్ 1, న్యూజిలాండ్ 1, పోలండ్ 1, స్విట్జర్‌లాండ్ 1, స్పెయిన్ 1, థాయిలాండ్ 1, టర్కీ 1, అమెరికా 1 యుగోస్లావియా 1.

చిత్రలేఖనంలోను, వ్యాసరచనలోను మొత్తం 12 వేదా విభాగాలకు చెందిన బాలలకు 407 బహుమతులు లభించినవి. వీటిలో చిత్ర రచనకు 367, వ్యాసరచనకు 40 బహుమతులు లభించినవి. 1965 లో 80 పైగా దేశాలనుంచిబాలలు ఈ పోటీలోపాల్గొన్నారు. లక్షకు పైగా ఎంట్రీలు పంపబడినవి.

బహుమతులు డిశంబరులో పంపిణీ చేయటం జరుగుతుంది.

ఈ పోటీ 16 ఏండ్లలోపు పిల్లలకు వర్తిస్తుంది. ఈ సంవత్సరం పోటీలకు నవంబరు 30 ఆఖరు తేదీ.

యావదాస్తినీ దేశానికి అర్పణ

మీరట్ కుటుంబం ఔదార్యం

న్యూఢిల్లీ, నవంబర్ 1 : మీరట్‌జిల్లాకు చెందిన ఒక కుటుంబ సభ్యులు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని 1.5 లక్షల రూపాయల విలువ గలిగిన తమ ఆస్తిని దేశానికి దానం చేయనున్నమని తెలియజేశారు. ఆ కుటుంబంలో తల్లి, తండ్రులు కుమారులు, వారి భార్యలు వున్నారు.

వారి ఆస్తి 50 బిగాల పొలము, ఒక బావి వున్నవి.

కుటుంబ సభ్యులందరూ 60 సంవత్సరాలపైబడిన వయస్సువారే. తమ ఆస్తిని స్వీకరించి తమ శేష జీవితానికి, ఆదరణపై సంత భద్రతనిచ్చే ప్రభుత్వం బాధ్యతను వహించవలసి అని వారు కోరారు. ఈ దానం ఏ విధంగా జరిగాలో తెలుపు పంపినిగా మీరట్ కలెక్టరును ఆదేశించమని తమ కార్యాలయానికి ప్రధాని ఉత్తర్వు చేశారు.

ఆర్థికంగా తేడాలు తగ్గకపోతే ప్రమాదం తప్పదు

డా॥ వి. కె. ఆర్. వి. రావ్ హెచ్చరిక

బొంబాయి, నవంబరు 1: ప్రజల అవసరాలను తీర్చటానికి బహుముఖ పురోగతి, ఆదాయం ఖర్చులలో లేదాలు తగ్గించవలసిన అర్థిక పురోగతి సాధిగా జరుగుతుందని ప్రణాళిక సంఘం సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నేడు పేర్కొన్నారు.

"భారత ఆర్థికాభివృద్ధిలో వాస్తవ దేశ భవిష్యత్తులో అవకాశాలు" అన్న అంశాలపై ఏర్పాటు చేయబడిన సదస్సులో డాక్టర్ రావు ప్రసంగించారు. మహారాష్ట్ర గృహ నిర్మాణ, మద్య నిషేధ శాఖ మంత్రి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

గత 18సంవత్సరాలలో భారతదేశం పురోగమించినదనటంలో సందేహం లేదు. అయితే ఈ 18 సంవత్సరాలలోనూ కొంత నిస్పృహ నిరాశ కూడ అవహించాయి.

ధనిక, నిర్ధనిక దేశాల సంఘర్షణావకాశం

పాశ్చాత్య రాజ్యాలకు బి. కె. నెహ్రూ హెచ్చరిక

న్యూయార్క్, నవంబరు 1: ధనిక, నిర్ధనిక దేశాల మధ్య సమాలోచనలో ప్రతిష్టంభన ఏర్పడే ముప్పు కనిపిస్తున్నదని, ఈ సమాలోచనలు శీఘ్రంగా కొనసాగితే తప్ప ఈ రెండు వర్గాలకు చెందిన దేశాలమధ్య సంఘర్షణ జరుగవచ్చునని, వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నేడు ఇక్కడ హెచ్చరిక చేసినట్లు పి. టి. ఐ. విలేఖరి తెల్పాడు.

ఈ అణ్వస్త్ర యుగంలో అలాంటి సంఘర్షణే సంభవిస్తే, రెంటిలో ఏ వర్గం దేశాల మనుగడకు హామీ ఉండదని కూడా శ్రీ నెహ్రూ జాతీయ విదేశీ వాణిజ్య సభ ఏర్పాటు చేసిన ఒక విందులో ప్రసంగిస్తూ అన్నారు.

"బహుళ రాష్ట్ర విభజన అనంతరం 'ఎస్కీ' పంజాబ్‌కీ 'బ్రాందీ' హర్యానాకు తక్కువుంటాయి అని ఆయన అనగా ఒక సభ్యుడు లేచి "అయ్యా విస్కీ, బ్రాందీలు రెండూ పంజాబ్‌లోనే వుండిపోయాయి. హర్యానాకి ఏదీలేదు" అన్నారు. సభాపతి హుకుంసింగ్ మాత్రం శ్రీ కాబత్‌ను "అనవసర ప్రసక్తి" చేశారని కొంచెం మందలించారు.

పంజాబ్‌కు 'విస్కీ' హర్యానాకు 'బ్రాందీ'!

న్యూఢిల్లీ, అక్టోబరు 2 : మాజీ పంజాబ్ రాష్ట్రంలోని పోలీసు డిటెక్టివ్ కుక్కలు 'విస్కీ' బదులు 'బ్రాందీ' రెండు. ఈ విషయాన్ని నేడు లోక్‌సభలో శ్రీ హెచ్. వి. కాబత్ ఉదహరిస్తూ, "దీన్నిబట్టి కొన్ని రాష్ట్రాలలో మద్యపాన నిషేధం ధ్యాస చాలా తక్కువగా వున్నట్లు వెల్లడవుతున్నది" అన్నారు.

"ఇదంతా రాష్ట్ర విభజన అనంతరం 'విస్కీ' పంజాబ్‌కీ 'బ్రాందీ' హర్యానాకు తక్కువుంటాయి అని ఆయన అనగా ఒక సభ్యుడు లేచి "అయ్యా విస్కీ, బ్రాందీలు రెండూ పంజాబ్‌లోనే వుండిపోయాయి. హర్యానాకి ఏదీలేదు" అన్నారు. సభాపతి హుకుంసింగ్ మాత్రం శ్రీ కాబత్‌ను "అనవసర ప్రసక్తి" చేశారని కొంచెం మందలించారు.

డి. ఎ. పెంపుపై కేంద్రం విజ్ఞప్తి: గడ్కర్ సంఘం త్రోసివేత

న్యూఢిల్లీ, నవంబర్ 2 : కేంద్ర ప్రభుత్వోద్యోగుల జీతాల పెంపుదల విషయమై గజేంద్ర గడ్కర్ సంఘం చేసిన సిఫార్సులను తిరిగి పరిశీలించ వలసిందిగా కేంద్ర ప్రభుత్వం కోర్కెను సంఘం తిరస్కరించింది.

ధరల పెంపుదలకు సమానంగా జీతాల పెంపుదల చేయాలని దాన్ సంఘం చేసిన సిఫార్సులను పెంటనే అమలు చేయాలని రేపు లోక్ సభకు సమర్పించిన ఒక నివేదికలో పేర్కొన్నారు.

గజేంద్ర గడ్కర్ సంఘం నివేదిక ఆమోదించి, 1966 అనగా 1 నుండి కొత్త జీతాలు చెల్లించవలసిందిగా కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన జారీ చేసింది.

దాన్ సంఘం నివేదికను కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన పోటలాన్ని గజేంద్ర గడ్కర్ సంఘం తమ నివేదికలో సమర్థించాలని. ఒక కీలక సమస్యను పరిశీలించటానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించి నప్పుడు ఆ సంఘం క్రమంగా నేరవేరించిన సిఫార్సులు ఆధారంగా నివేదిక తయారు చేస్తుందని, ఆ నివేదికను ప్రభుత్వం గౌరవంతో పరిశీలించాలని గజేంద్ర గడ్కర్ సంఘం తమ నివేదికలో పేర్కొన్నది.

1966 డిసెంబరు నుండి దేశీ నుండి ఇష్టదేవు కరువుభత్యం విషయం మాత్రమే గజేంద్ర గడ్కర్ సంఘం పరిశీలించింది.

ధరల పెరుగుదల క్రమం జర్మనీలో, ఏడేడుగా జరుగుతున్నప్పుడు తక్కువ ఉద్యోగుల కరువుభత్యం పెంచాలని ప్రభుత్వ కోర్కెను తిరస్కరిస్తూ సంఘం పేర్కొన్నది.

తమ సంఘం నివేదికలో పేర్కొన్ని సిఫార్సులు సమగ్ర పరిశీలించారు. ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిలో ధరలు పెరుగుదల రేటని నిర్ణయించటానికి ప్రభుత్వం ఎటువంటి కృషి చేయలేదు. అందుచేత దాన్ సంఘం చేసిన సిఫార్సులు అమలు చేయక పోవటానికి మాకు కారణం కనిపించలేదు అని గజేంద్ర గడ్కర్ సంఘం తమ నివేదికలో పేర్కొన్నది.



భారీరవాణానౌక: చెన్నై ఉత్కర్షం

"చెన్నై పూర్వం" రవాణా నౌకభారతదేశంలో భారీ రవాణా నౌకలలోకెల్లా పెద్దది. ఈ నౌకను సౌత్ ఇండియా షిప్పింగ్ కార్పొరేషన్ సంస్థకుగాను ఎగుమతి జర్మనీలోని క్రెబెర్‌వుల్కాన్ షిప్ యార్డు అండ్ మెషిన్ ఫ్యాక్టరీ సంస్థవారు నిర్మించి ఈ సంవత్సరం ఏప్రిల్ 21 భారత సంస్థకు అప్పగించారు.

మొట్టమొదటిసారిగా ఈ భారీ నౌక మెక్సికో జలసంధికి ప్రయాణంచేసి 36 వేల టన్నుల ధాన్యంతో భారతదేశానికి తిరిగి వచ్చింది.

ఈ నౌక అధునాతన పరికరాలతో అమర్చబడింది. ఆరు ఎలెక్ట్రిక్ క్రేనులు పరుకు దిగుమతులు ఎగుమతులు చేయడానికి అమర్చబడి వున్నాయి. సౌత్‌ఇండియా షిప్పింగ్ కమర్షియల్ మేనేజరు కెప్టెన్ ఎ. పి. ఎస్. భల్లా, నౌక కెప్టెన్ శ్రీ ఎన్. ఎస్. రాజగోపాలన్‌గారలు నౌకలోని వివిధ భాగాలను పత్రికా విలేకరులకు వివరించారు. అత్యంత అధునాతనమైన నావిగేషనల్, రేడియో రూం పరికరాలు ఈ నౌకకు నిజంగా ఆభరణాలని వారన్నారు.

నౌకలో 72 మందికి వసతి సౌకర్యం వున్నది. నౌకా సిబ్బంది గదులన్నీ ఎయిర్ కండిషన్ చేయబడినవి. సకల పదుపాయాలతోపాటు, వైజ్ఞానిక కార్యకలాపాలకు, ఫిల్మూల ప్రదర్శనకు కూడా ఇందులో ఏర్పాట్లున్నాయి.

నెలకు 4 లక్షల టన్నుల ఆహారధాన్యాలు

కేంద్రానికి బీహార్ విజ్ఞప్తి

పాట్నా, నవంబర్ 1 : 1967 జనవరి నుంచి కేంద్రం బీహార్ రాష్ట్రానికి నెలకు 4 లక్షల టన్నుల వంటన ఆహార ధాన్యాలను అందజేయాలని, ఆ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

1966 నవంబర్ నుంచి లక్ష టన్నుల నెలవారి కోటాకు రెండు లక్షల టన్నుల మేరకు ఎక్కువ చేయాలని కూడా యీ రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ఆహార మంత్రికి లేఖ ద్వారా తెలియ జేశారు.

ఢిల్లీ పోలీసుల సాధకబాధకాల పరిశీలన

ప్రత్యేకసంఘం నియమించనున్నట్లు శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 2 : ఢిల్లీ పోలీసుల సమస్యలు సభ్యులు స్థితిగతులను విచారించడానికి హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఒక సంఘం ఏర్పాటుచేయడం జరుగుతుందని దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న లోక్‌సభలో ప్రకటించారు.

సాయుధ బలాలకు, పోలీసులకు, ప్రాథమిక హక్కులు వర్తించే విషయం వివరిస్తూ ప్రభుత్వం ఒక చట్టం తీసుకువస్తుందని ఆయన సభ వారికి చెప్పారు.

తమ సాధక బాధకాలను పరిష్కరించడం నిలిపివేసి ఢిల్లీ యూనియన్ గుర్తింపు నిలిపివేసినందుకు ఢిల్లీ పోలీసులు చేస్తున్న ఆందోళనను విరమించవలసిందిగా కోరుతూ శ్రీ నందా పై ప్రకటన చేశారు.

ఇంటరిమ్ చట్టం చేయాలని ప్రభుత్వం భావించటేదని శ్రీ నందా అన్నారు. పోలీసు రక్షణ సభ్యులు పోరాడితేనే, బాధ్యతాయుతంగాను వ్యవహరించడమే దీనికి కారణమన్నారు.

ప్రజాప్రయోజనం దృష్ట్యా చట్టం చేయటం అవసరమని ప్రభుత్వం భావించింది. పోలీసుల విధి నిర్వహణకు, క్రమశిక్షణకు ఉపయోగిస్తుందన్నారు.

సంఘాన్ని నియమించడంలో పాటు చట్టం చేయడం జరుగుతోందన్నారు.

పోలీసులు సమర్థవంతంగా పనిచేయడానికి ప్రయత్నం పెంచడానికి తాము తీసుకున్న చర్యలను పెర్గుమెంటు పరిశీలించి తగు సూచనలు ప్రభుత్వం చూస్తుందన్నారు.

ఉపసంఘం బాధకాల పరిష్కారానికి, తమ సంఘం నిర్వర్తించిన ఢిల్లీ పోలీసు తరంలోని పోలీసు కానిస్టేబుల్ సమస్యలు జరుగుతున్నవని సూచనలు ఉపయోగపడతాయన్నారని ఆయన వివరించారు.

సంఘాన్ని రద్దుచేయడానికి క్రమశిక్షణ యూనియన్ రిజిస్ట్రారు నిరాకరించారు. క్రమబద్ధంగా ఏర్పాటుచేసిన సంఘాన్ని గుర్తించడానికి ఢిల్లీ పరిపాలనా యంత్రాంగం తీసుకున్న కొన్ని చర్యలను ఆయన వివరించారు.

పోలీసు వర్గాలలో క్రమశిక్షణారాహిత్యాన్ని ప్రభుత్వం అనుమతించదలచలేదని శ్రీ నందా స్పష్టపరచారు. ఉద్యోగపైన సంప్రదాయాలను పోలీసులు పాటించవలసిన అవసరాన్ని ఆయన వ్యక్తపరచారు.

సంజీవరెడ్డి విగ్రహ విధ్వంసం

సంఘ వ్యతిరేకుల చర్య : ఖుదూస్ ప్రకటన

విజయవాడ, నవంబరు 2: విజయవాడలోని కేంద్ర మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కంచు విగ్రహ విధ్వంసంలో విద్యార్థులెట్టి ప్రమేయంలేదని, రాజకీయ ప్రతిపక్షాలు, రౌడీలు, సంఘ వ్యతిరేక శక్తులు ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఈ విధ్వంసక కృత్యం చేశారని విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

సామ జాతీయ నాయకుని విగ్రహాన్ని విధ్వంసం చేయటం విజయవాడ నగరానికే కాక, ఆంధ్రప్రజలకు అవమానకరమని ఆయన పేర్కొన్నారు.

కేంద్ర మంత్రులు శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ పంబేదయ్య, శ్రీ కొత్త రఘురామయ్య తదితర ఆంధ్ర మంత్రులు ఉక్కు ఫ్యాక్టరీకోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా శాయశక్తుల కృషి చేస్తున్నారని శ్రీ ఖుద్దూస్ తెలిపారు.

కేంద్రంలో ఉక్కు మంత్రిగా ఉన్నప్పుడు శ్రీ సంజీవరెడ్డియే ఆంగ్లో—అమెరికన్ నిపుణుల బృందాన్ని విశాఖకు పంపించారని ఆయన పేర్కొన్నారు.

—:o:—

విద్యాసంఘం ప్రతిపాదనలు అమలు

లోక్‌సభలో శ్రీ చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 2 : విద్యాసంఘం సిఫార్సులను అమలుచేయటానికి కేంద్రంలోను రాష్ట్రాలలోను 1967—68 వార్షిక ప్రణాళికలో తాత్కాలికంగా వీలు కల్పించాలని సంకల్పించటం జరిగిందని విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఇందువలన కేంద్ర విద్యా సలహా సంఘం డిసెంబరు 20, 21 తేదీలలో సమావేశం అయిన తర్వాత శీఘ్రంగా అమలుచేయటానికి వీలవుతుందని, ప్రాతమూలకంగా శ్రీ చాగ్లా తెలియజేశారు.

కేంద్ర విద్యా సలహా సంఘం సమావేశములో రాష్ట్రప్రభుత్వం అభిప్రాయాలు విశ్వవిద్యాలయాల అభిప్రాయాలు చర్చించబడగలవనీ, అనంతరము నిర్ణయాలు గైకొంటుందనీ శ్రీ చాగ్లా అన్నారు.

ప్రణాళికా సంఘంలో విద్యావిషయాలు పరిశీలించే బృందం గత సెప్టెంబరులో నివేదిక పరిశీలించి స్థూలంగా ప్రతిపాదనలను ఆమోదించింది.

ఈ బృందం సలహా మేరకు నాల్గవ ప్రణాళికలోని వివిధ పథకాలకు చేసిన కేటాయింపులలో సవరణలు చేయాలని సంకల్పించబడింది.

ఉపాధ్యాయుల శిక్షణకు సంబంధించి కేంద్ర రంగంలో విద్యాసంఘం సిఫార్సులు అమలుచేయుటలు ఆరంభం అయిందని చాగ్లా తెలియజేశారు.

ధర్మవీర

పంజాబ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ మెహర్‌సింగ్ ధర్మవీరచేత పదవీ స్వీకారోత్సవము చేయించారు.

గవర్నరు ధర్మవీర ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులచేత కొత్తవైన పంజాబ్, హరియానా, కేంద్రప్రాంతమైన చండీగఢ్‌లకు న్యాయమూర్తులుగా ప్రమాణ స్వీకారం చేయించారు.

'ఫలితం' విషయంలో
అన్ని తలనొప్పి బిళ్లలూ ఒకటే'
అని వీరనుకొంటుంటే

వాడి చూడండి!



స్క్విబ్ తయారీ

అవెదన్®

అద్భుతమగు 'ఎపెవ్'తో కూడిన బిల్లలు!
శీఘ్రమైన, నిరపాయమైన,
నిశ్చయమైన బాధా నివారణకు!



'ఎపెవ్'తో కూడిన అవెదన్ నిమిషాలలో
పనిచేయును....విశ్రాంతి గంటలకొలది వుంచును!

తలనొప్పి, పంటి పోటు, నడి నొప్పి, కండరముల నొప్పి, రొంప, ఫ్లూ, జ్వరము వారగా నుండు రోజులలో వాడుటకు మరియు ఇతర హానూలు అవ్యవస్థకలుగు—అవెదన్!

SQUIBB® సారాభాయి కెమికల్స్
® ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కులు
ఏప్రిల్ నీ పై పేర్కొనబడినవారు తరంగిణి ప్రైవేటు లిమిటెడ్.
Shipl SC 81-Tel.

స్థిరచేసే రౌతుకు దీటు...
అరవింద్

నాణ్యమైన వస్త్రాలు మరింత అందంగొలుపగలవు

తయారుచేసే రకాలు.
సాన్స్, పాప్లిన్స్: షర్టింగులు:
స్టయిల్, దోతి, చెక్, పైజామా
దోవరులు: మెర్సెడ్. లాన్: 5581,
సూటింగ్స్: గబర్డిన్ ట్రౌజర్స్: ట్రౌజర్
లాన్స్, వాయిల్స్, పాప్లిన్స్
వేవెన్ కలర్డ్ బుట్టాస్ లెనో,
బుట్టాస్‌లలో 2X2 ఫ్యాన్సీ ఫుల్ వాయిల్
SANFORIZED
టెబిలైజ్డ్* మరియు టెబిలైజ్డ్ డబుల్ ట్రీటెడ్

అరవింద్ మిల్స్ లిమిటెడ్
అహమదాబాద్

** చలనచిత్ర వార్తలు **

శ్రీ మ తి

రవికి వివాహం కాలేదని తెలుసుకుని స్థిమిత పడ్డది సరోజ. "పెళ్లి చేసుకోండి!" అన్నది తొంతేవున్న రవితో. "సర్వినకన్య నాకు దొరకాలి. దొరికిన కన్యకు నేను నచ్చాలి" అన్నాడు. సరోజ నవ్వి "మీకేం, అన్ని యోగ్యతలూగల మిమ్మల్ని ఏ అమ్మాయి అయినా పెళ్లి చేసుకుంటుంది" అన్నది. "యోగ్యతల్నిబట్టి చేసుకొనే పెళ్లిళ్లు అంత యోగ్యమయినవి కానంటాను". "...అంటే ?" అడిగింది, అర్థం కాక. "విలువల్నిబట్టి ప్రేమించే ప్రేమకు స్థిరత్వం ఉండదంటాను. చూడండి, ఒక స్త్రీ, ఒక పురుషుణ్ణి ఎందుకు ప్రేమిస్తుంది ?, అడిగాడు రవి. "అతనిలోని అందచందాల్ని, గుణగణాల్ని చూసి..." చెప్పింది. "అవునా మరి... ఒకవేళ అందచందాల్లో, గుణగణాల్లో ఆతనికి మించినవాడు యింకొకడు కనిపిస్తే ఆ స్త్రీ న్యాయంగా రెండోవాణ్ణి ప్రేమించాలిగా... ఏమంటారు ?" సరోజ ఆలోచనలో పడి "మీరు చెప్పేది బాగానే ఉంది. అయితే సూర్యునికన్న చంద్రుడు చల్లదనంలో, తెల్లదనంలో గొప్పవాడని చెప్పం రాత్రిపూట వికసించేదేం...?" అడిగింది. "అది ప్రకృతి ధర్మం!" అన్నాడు రవి. "ప్రకృతి, స్త్రీ ఒకటే అంటారుమరి!". "అందంలో,ఆకర్షణలో ఒకటే కాని ప్రవర్తనలో, పరివర్తనలో కాదు. అందుకే ఆడవాళ్ల మనసులు అతిచంచలం అంటారు. ఒత్తుడు కాగితం మీద అక్షరాల్లా వాళ్ల హృదయాల్లోని భావాలు చెదిరిపోతూనే ఉంటాయి.". రవి వాదాన్ని ఖండిస్తూ, "పొరపాటు! ఇతరుల సౌఖ్యంకోసం తన జీవితానికే మసిపూసుకుంటుంది స్త్రీ. ఇంకొకరి ఆనందంకోసం తన ఆనందాన్నే బలిచేస్తుంది స్త్రీ. ఆ సర్దుబాటు

"భూలోకంలో యమలోకం" లో రాజశ్రీ

"ప్రేమలో ప్రమాదం" లో జయంతి, రామకృష్ణ

నువ్వా, ఆ త్యాగాన్ని అర్థం చేసుకోలేక చంచల్యం, అస్థిరత్వం అని మీ పురుషులు మారుపేర్లు పెట్టారు. అంతేకాని—స్త్రీ మనసారా జన్మ వ్యక్తిని వరించిందంటే ఆ వ్యక్తినే ఆజన్మాంతం ఆరాధిస్తుంది. అతన్నే దైవంగా పూజిస్తుంది. ఇదే మన భారతనారీ ధర్మం!" అన్నది సరోజ ఆవేశంగా. ఆమె వాదపటిమకు ఆశ్చర్యపోతూ, "వరోజా!" అన్నాడు రవి. ఇదంతా రమయిన యీ సన్నివేశం శ్రీవిజయం పిక్చర్స్‌వారి "శ్రీమతి" చిత్రంలోనిది. సరోజ శారద, రవి కాంతారావు. చలం, సత్యన్నారాయణ, అల్లు రామలింగయ్య,వాసంతి, మీనాక్షిమూర్తి, బాలకృష్ణ, రామన్నపంతులు, గీతాంజలి, రఘురామ్ ప్రభృతులు కూడా నటించిన యీ చిత్రం వాణిఫిల్మ్స్‌ద్వారా విడుదల అవుతుంది. సంగీతం : శ్రీ నిత్యానంద్; సంభాషణలు : పీటూరి, దర్శకుడు : విజయారెడ్డి.

చిత్తూరు నాగయ్యకు సన్మానం

పీలూరులోఅక్టోబర్ 30న స్థానిక యంగ్ మెన్స్ సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ పక్షాన పద్మశ్రీ పి. నాగయ్య గార్కి సన్మాన సభ జరుపబడిన సంఘ భవనంలో సన్మానం చేశారు. నెల్లూరు జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి శ్రీ పి. రామకృష్ణారావు అధ్యక్షత వహించారు.

సంఘ కార్యదర్శి శ్రీ మర్రుల మాణిక్యాంరావు అతిథులకు స్వాగతం చెప్పారు.

తనకు చేసిన సన్మానమునకు కృతజ్ఞత తెలుపుతూ యువకులు దేశసేవ చేయాలని, రాజకీయములలో పాల్గొన కూడదని ఉద్బోధిస్తూ, ఈ సంస్థ సాంఘికంగా, సాంస్కృతికముగా పురోగమించాలని ఆశిస్తున్నానని తెలిపారు.

* * *

నీలా ప్రొడక్షన్స్ వారు "అడవి యోధుడు" అనే చిత్రం తయారు చేస్తున్నారు. గీతాంజలి, ఆనంద్, వాణిశ్రీ, శాంతి ముఖ్య పాత్రలు ధరించారు.



"నవ్వులు పువ్వులు"లో రమ, సుధాజూల, జగ్గయ్య, అరుణ, సుభాషిణి

సతీసుమతిలో అతిథులుగా ఆరుగురు అగ్రతారలు

చిన్నీ బ్రదర్స్ వారు నిర్మిస్తున్న "సతీసుమతి" చిత్రంలో ఆరుగురు అగ్రశ్రేణి తారలు అతిథులుగా పాల్గొంటున్నారు. నాగేశ్వరరావు విష్ణువుగాను, జగ్గయ్య బ్రహ్మగాను, జెమినీగణేష్ పరమేశ్వరునిగాను, స్వాతిగా సావిత్రి, సరస్వతిగా జమున, లక్ష్మీదేవిగా కృష్ణకుమారి యిందులో కనిపిస్తారు. వీరు పాల్గొన్న దృశ్యాలను గత నెల 29న వీనస్ స్టూడియోలో చిత్రీకరించారు. సంగీతం : ఆదినారాయణరావు, దర్శకుడు : వేదాంతం రాఘవయ్య, వాణి ఫిలిమ్స్ ద్వారా త్వరలో ఆంధ్రలో విడుదల అవుతుంది.

ఎగిరేపిల్ల

ఆర్. ఆర్. పిక్చర్స్ వారి "ఎగిరే పిల్ల" ఈస్ట్‌మన్ కలర్ చిత్రంలో బి. సరోజాదేవి, కాంచన, ఎం. జి. రామచంద్రన్, చంద్రబాబు ముఖ్య భూమికలు పోషించారు.

ఆంధ్రలో విజయా పిక్చర్స్ వారి ద్వారా విడుదల అయ్యే యీ చిత్రానికి సంగీతం : ఎం. ఎస్. విశ్వనాథం, దర్శకుడు: రామన్న.

—మోహన్‌కుమార్

ఆమ్రపాలి (హిందీ)

"ద్వేషము, భయము అనేవి సర్వ వినాశనానికి దారి తీస్తాయి. ద్వేషాన్ని ద్వేషంతోను, భయాన్ని, భయంతోను జయించలేము. ద్వేషాన్ని జయించడానికి ఈ ప్రపంచంలో ఒక్కటే ఒక్క మార్గం ఉన్నది. అదే ప్రేమ" అని బుద్ధ భగవానుడు 500 శతాబ్దం ఆరంభంలోనే నిఖిల మానవ జాతికి మహత్తర శాంతి సందేశాన్ని అందజేశారు.

శాక్యముని ఆ నాడు ఈ దివ్య సందేశాన్ని యివ్వడానికి వైశాలి, మగధ సామ్రాజ్యాల మధ్య జరిగిన దారుణ యుద్ధం కారణభూతమైనది. వైశాలి నగరం పతనానికి అశేష జన, వస్తు నష్టానికి దారి తీసిన ఈ మారణహోమం జరగడానికి 'ఆమ్రపాలి' అనే వైశాలి నర్తకి కారణం కావడం చేత, చరిత్రలో ఆ నర్తకి పేరు చిర స్థాయిగా నిలిచి పోయింది.

ఆమ్రపాలిని గురించి చరిత్ర కారులు వ్రాసింది వేరొక విధంగా ఉన్నా ఈ గిలిఫిల్మ్స్ వారు తీసిన "ఆమ్రపాలి" ఈస్ట్‌మన్ కలర్ చిత్రంలో కథ ఈ క్రింది విధంగా ఉంది.

"వైశాలి నగరంలో ఆ నాటికే ప్రజాస్వామ్య ప్రభుత్వం నెలకొని ఉన్నది. నగరంలో ఆమ్రపాలి అపురూప మయిన అందం గల వ్యక్తి. ఆమెను రాజ నర్తకిగాను, నగర వధువుగాను ఎంచుకొని ప్రజానీకం ఆమెను ఒక దేవతలా ఆరాధిస్తుంటారు. ఇంతలో వైశాలి మీదకు యుద్ధానికి వచ్చిన మగధరాజు అజాత శత్రువు చావు తప్పి కన్ను లొట్టబోయినట్లుగా ఆమ్రపాలిగృహాన్ని చేరుకొంటాడు మామూలు సైనికుని వేషంలో. అతడెవరో తెలియని ఆమ్రపాలి, మామూలు సైనికుడే అనుకొని పూజయాన్ని అర్పిస్తుంది. అయితే నిజం ఎంతో కాలరేదాడు. ఆమ్రపాలి తన ప్రేమికుడు అజాతశత్రువేనని తెలుసుకొంటుంది. తనకు ప్రేమకంటే మాతృభూమి ముఖ్యమని అంటుంది ఆమ్రపాలి. అయితే ఈ విషయం రాజసభలో ఎవరూ నమ్మరు. ఆమ్రపాలిని దోషిగా నిర్ణయిస్తారు. ఈలోగా అజాతశత్రువు అతని అనుచరులు మగధ సామ్రాజ్యానికి తీసుకొని పోతారు. ఆమ్రపాలిని కూడా అపహరించుకొని పోదామని వచ్చిన మగధ సేనాని మరణదండనకు, ఆమ్రపాలి కారాగార వాసానికి లోనవుతారు. ఇది విన్న అజాత శత్రువు నుండి పడతాడు. వైశాలిపై దండెత్తి దానిని సర్వ నాశనం చేస్తాడు. ఆమ్రపాలిని రక్షించి, ఆమెకు తన ఘన విజయాన్ని చాటి చెబుతాడు. పాలి తన దేశానికి జరిగిన నష్టం చూస్తుంది. యుద్ధం మీద మనసుపోతుంది.

శాంతి కోసం తపిస్తుంది. అజాతశత్రువు కూడా కన్ను తెరుస్తాడు. ఇంతలో దూరం నుంచి గౌతమముని శాంతి వాక్యాలు విన్పిస్తాయి. ఇద్దరూ శాక్యముని దరి చేరుతారు.

ఈ చిత్రంలో మనం మెచ్చుకోతగింది ఆమ్రపాలిగా వైజయంతీమాల ప్రదర్శించిన నృత్యాలు కళా దర్శకుడు ఎం. ఆర్. ఆచ్రేకర్ అమర్చిన కళాత్మకమైన సెట్టింగులూ.

పాలిగా వైజయంతీమాల అపురూప లావణ్యాన్ని ప్రదర్శించింది. ఆమె చేసిన ప్రతి నృత్యంలో కూడా భారతీయ సంస్కృతి ఉట్టి పడుతుంది. ఆ నృత్యాలు మరలా చూడాలనిపించేవిగా ఉన్నాయి. అజాత శత్రువుగా సునిల్‌దత్ తన పాత్రను బాగా పోషించాడు. ప్రేమ్‌నాథ్, కె. ఎన్. సింగ్, బిపిన్ గుప్తా, మాధవి ప్రభృతులు తమ పాత్రలకు న్యాయం చేకూర్చారు.

శంకర్ జైకిషన్ సంగీతం శాస్త్రీయమైనదిగా, శ్రావ్యంగా ఉంది. గౌతముడు బోధ చేసిన భృత్యం, దానికి కథానాయకుడు చెప్పిన పద్యం ప్రేక్షకులను ఆకర్షిస్తాయి. అలాగే అక్కడక్కడ అజంతా శిల్పాలప్రతిరూపాలను అమర్చారు.

యుద్ధ దృశ్యాలు కూడా పెద్ద ఎత్తున చిత్రీకరించబడ్డాయి. వైశాలి నగరం ప్రజాస్వామ్య పద్ధతిలో నడుస్తున్నదని చెప్పడం కోసం అక్కడ ఎక్కువ భాగం పర్ణశాలలను చూపడం దర్శకుని ప్రతిభకు తార్కాణం. లేఖ్ టాండన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఎస్. పి. మెహ్రా నిర్మాత.

భారతీయ సంస్కృతిని, ముఖ్యంగా ప్రస్తుత తరుణంలో శాంతి అనివార్యమని చాటి చెప్పే ఈ చిత్రాన్ని రసజ్ఞులందరూ తప్పక చూడవలసి ఉంది. ఆంధ్రలో శ్రీరామ కృష్ణా ఫిలిమ్స్ వారు దీనిని విడుదల చేశారు. విజయవాడలో శేషమహాలులో ప్రదర్శించ బడుతోంది.

—వెంకట్రావు

"అర్ధరాత్రి" లో భారతి

అవీ - ఇవీ - అన్నీ

యం. ఈ సూర్యుడికి పట్టిన తర్వాతనే పట్టణాల్లో పిక్చర్లు నిరోధమవుతాయంటేలా ? పల్లెటూరుపోయి పిల్లాల్నో, అక్కడికి వెళ్లిన స్నేహితుల్ని పిలవాల్నో ? అన్న విషయం తెలుస్తుంది. ఈ త్రైమాసిక సమావేశం ఒకటి సమ్రదాయలో ఈనెల రెండవ వారాంతంలో జరుగుతుందని అనుకుంటున్నారు.

సినిమాల్లో దేవదేవి చిత్రాలమీద పబ్లిక్ కన్నెర్ర ఎలా పనిచేస్తుందో అందరికి తెలుసు. ఉద్భవ ఒక ప్రసిద్ధం దేవచిత్రాలు సూపర్ హిట్టవగా ఎదేవి చిత్రాలుగాని తప్పుగాని అవుతున్నవని కాదులేని వారం.

పౌరాణిక్ పిక్చర్లలోఅలాంటి సూపర్ హిట్ లేమీలేవు. ఏటి అవసరం కూడా లేదనేవారూ వున్నారు. ఏటి అవసరం దేవచిత్రాల మీదకాదు — దేవచిత్రాలమీదఅనేవారూ వున్నారు.

'కైరో లో హ్యూటునీలబంధ్

'హ్యూటనీ'లుసినిమా పూర్వం ఆదివారం, పండుగ దినాలలో మాత్రమే. ఇప్పుడు ఆ రోజుల్లో ఉదయం ఆటలు ఉంటున్నాయి. కైరోలో ఉదయం 10 గంటలకు ఆటలు వేస్తారు.

కార్మికులు, విద్యార్థులు ఫ్యాక్టరీ నుంచి, బళ్లోనుంచి, తప్పించుకు పారిపోయి సినిమాలు చూస్తున్నారట. ఇందుకొరకు ఫ్యాక్టరీలు, పాఠశాలలు "పర్ కండిషన్డ్" కాదు (2) సినిమాలు అంటేనే వాళ్లకు చాలాఇష్టం.

కైరో నగర గవర్నరు అక్టోబర్ 21 నుంచి ఉదయం ఆటలు నిషేధిస్తూ ఒక ఉత్తర్వు జారీచేశాడు. కార్మిక వారం, ఆదివారములాంటి తీరుల్లోనే ఈ హ్యూటనీలు ఉండాలని 'ఆంక్ష' ఉన్నదట.

"శ్రీమతి"లో కాంతారావు, శారద

తారల పెళ్లిళ్లు

సినిమాతారల పెళ్ళిళ్లు రెండు రకాలు. ఒక తార, మరొక తారకాని వ్యక్తిని వివాహం చేసుకోవడం. ఒక తార మరొక తారను పెళ్లి చేసుకోవడం. దేశంలో ఇదివరకు సినిమాతారలు సినిమాతారలనే పెళ్లిళ్లు చేసుకున్న సందర్భాలు చాలావున్నాయి. బీనారాయ్ ప్రేమ్‌నాథ్‌ను చేసుకున్నది. నర్గీస్ మనీల్‌దత్‌ను చేసుకున్నది. నర్గీస్ వయసు కొంచెం ఎక్కువ అన్నది ఒక్కటే అప్పటి ఆకర్షణ. తర్వాత గీతాబాలి, షమ్మీకపూర్‌ల వివాహం ఒకటి చాలా రోజులు ప్రేక్షకులు చెప్పుకున్నారు. గీతాబాలి మంచి నటి, చక్కని నాట్యకత్తె, కీర్తిశేషురాలైంది. షమ్మీఒకసినిమా చేయుతూ సాధన ఒక నిర్మాతను చేపట్టడం జరిగింది జమున వివాహంకూడా ఒక వేడుకగానే ముచ్చటింపబడ్డది. కాని ఇవన్నీ ఒక ఎత్తు 'పేలి' సినిమాలో అగ్రస్థాయి నటుడైపోయి, 'గంగా జమున' చిత్రంలో ప్రధాన శ్రేణి నిర్మాతైపోయి పరిశ్రమలోను, రాజకీయాల్లోను గట్టిగాను ప్రేలు పెడుతూన్నదిలీప్‌కుమార్ సైరాబానును వివాహమాడటం ఉదంతం ప్రేక్షకులతో కలిగించిన కుతూహలం, ఆశ్చర్యం వేరు.

దిలీప్‌కుమార్ విషాద చక్రవర్తి అని, ట్రాజడీ కింగ్ అని అనిపించుకున్నాడు. కాని దరిమిలా 'కోహినూర్' అన్న చిత్రంలో 'కామెడియన్' అయిపోయాడు. 'లీడర్' చిత్రంలో అతను చేసినదిహాస్యం కాదనుకున్నవాళ్ళు, ఆ చిత్రాన్ని చూడనివాళ్ళే. ఇప్పుడు చెప్పవచ్చేది ఏమిటంటే దిలీప్ సైరాబానులు నవంబర్‌లో 'రిసప్షన్' ఏర్పాటుచేశారు. అక్టోబర్‌లోనే పెళ్లిచేసుకున్నారు. ఈ పెళ్లి అదివరకు సినిమావార్తలకతీతమైన వారిని, అలాంటి వర్తికలనూకూడా అలరించింది. బొంబాయిలో ఇది విపరీతమైన సందడిచేసింది. 'ఈస్ట్ మన్' రంగుల్లో దీన్ని ఒక రీలు (రెండా?) చిత్రంగా తీశారు.

సైరాబాను దిలీప్‌కుమార్‌లు ఇంతవరకూ కలిసి నటించలేదు. దిలీప్‌కుమార్‌స్వయంగా భార్యతో సినిమా తీస్తున్నాననిచెబుతున్నాడు. ఇప్పుడు దిలీప్ దీన్ని డైరక్టుచేస్తాడట.

— పి. కృష్ణానంద్.

BRAMEC
REGD. TRADE MARK
బ్రామెక్
అసలైన సిసమైన పరికరములు
బ్రేక్ లైనింగ్స్ • క్లచ్ లైనింగ్స్
సోల్ పెర్లింగ్ ఏజెంట్స్:
ఆటో సప్లయింగ్ కో; 1855, యస్. పి. ముఖర్జీ, మార్కెట్, డిల్లీ-6

లివర్ వ్యాధియా?
ఇందుకు తగిన చికిత్స
జమ్మివారి లివర్‌కూర్
పిల్లల యొక్క లివర్ మరియు స్ప్లీన్ వ్యాధులకు ప్రఖ్యాత ఔషధము.
జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాస్-4
బ్రాంచీలు: బెంగుళూరు-2; కుంబకోణం; తిరునెల్వేలి-2; హైదరాబాద్-20

హోండ్‌లూమ్ హౌస్
దీపావళి పండుగకు రత్నై
11 నవంబరు, 1966 వరకు
అన్ని రకముల పట్టు మరియు నూలు బట్టలపై ప్రత్యేకమైన రిబేటు ఇస్తుంది
10%
హోండ్‌లూమ్ హౌస్
9, రత్తన్ బజార్,
మద్రాసు 3
షో రూము 6 నవంబరు, 1966 ఆదివారము తెరిచి ఉంటుంది.
FDS HH :TY

HIMALAYAN
FINEST GOLDEN DUST TEA
LIPTON'S
FINEST GOLDEN DUST TEA
మేలిరకం "డస్ట్" టీలలో సాటిలేనిది,
లిప్టన్స్
హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ
ఈ టీతో మీరు కమ్మని, చిక్కని బంగారు రంగుగల టీ కప్పుల వెంబడి కప్పులు అతి త్వరలో తయారుచేయకలుగుతుంది. ఈ పానీయమును మీరే త్రాగి చూడండి. మీ అతిథులకుకూడా ఇవ్వండి. మీరు తప్పక సంతోషముతో వికసిస్తారు. అవును — మీ ఆనందభరితులైన అతిథులుకూడా.
LIPTON
లిప్టన్స్ అంటే మంచి టీ

రాష్ట్రవ్యాపితంగా ఉద్రిక్త ప్రదర్శనలు

తాడేపల్లిగూడెం, నవంబరు 3 : విద్యార్థి ఉద్యమం స్వరూపం యిచట తీవ్రమయిన ఉన్నది. ఆర్ట్స్ కాలేజీ, పైనున్నట్టి విద్యార్థులు 400 మంది మొన్న స్టేట్ బ్యాంకు సి. టి. వో. ఆఫీసు మొదలగు ప్రభుత్వ కచేరీలకు గుంపుగా వెళ్లి, లఫీసులను ఎవాసి చేయమని కోరారు. పోలీసు సిబ్బంది పీరి వెంట ఉండుటం వల్ల విద్యార్థులు శాంతియుతంగా వ్యవహరించడం వల్ల పరిస్థితులు అదుపులో ఉన్నాయి. విద్యార్థులు రైలు గేట్లను తాళం వేశారు. వీరి రైట్లు బ్రద్దలు కొట్టారు. సాయంత్రం 4 గం.ను మెయిన్ బజారులోని ఒక సినిమాగుండు గోదాము అగ్ని ప్రమాదమును గురి అయినది. తాలూకా తహశీల్దారు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది తో, టీపులలో రైలుగేట్ల వద్దకు వచ్చి తీపులనే గేట్లను బ్రద్దలు కొట్టింది, పైరు యాంజనులు వెళ్లి పరిస్థితిని కలుగజేశారు. 31వ తేదీ 4 గురు విద్యార్థులు 24 గంటల నిరాహార దీక్షచేసిన విమ్మట 1వ తేదీన మరొక 6 గురు విద్యార్థులు 24 గంటలకు నిరశన వ్రతం చేపట్టారు. 1వ తేదీ ఉదయం నుంచి యిచట ఆర్. టి. సి. బస్సుల సర్వీసు నిలుపు చేయబడినది.

తణుకులో

తణుకు, నవంబర్ 3 : తణుకులో పని మానుట, దుకాణాలు మూసివేయు బడినాయి. తణుకు నుండి టెలిఫోను, టెలిగ్రాం సౌకర్యాలు కూడా లేవు పూర్తిగా తెగిపోయింది. పాలిటెక్నిక్ విద్యార్థులు పైనున్నట్టి విద్యార్థులు గొప్ప పూరేగింపు జరిపారు. విద్యార్థి నాయకులు జె. సుబ్బారావు, ఇ. జయం గజేంద్రం గార్లు నాయకత్వాన ప్రదర్శనలో సమావేశమై విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే మంజూరు చెయ్యాలని తీర్మానించారు. శ్రీ పంకా సత్యనారాయణ, శ్రీ వి. వి. యస్. శర్మ శ్రీ కోదూరి వర్మ శ్రీలచంటగజేంద్రం, శ్రీపంచెడ్డు సుబ్బారావు శ్రీపిత్తివాడ నరసింహమూర్తి, చిట్టూరి శ్రీరాములు గార్లు ప్రసంగించారు.

రైల్వే ఆస్తి లూటీ

నవంబర్ 3వ ప్రదర్శకులు పోస్టాఫీసు వైర్లు పోస్టు బర్డులు కొట్టారు. రైల్వే స్టేషనుకు వెళ్లి పూర్తిగా నష్టం పెట్టారు. పార్టీలు రూపు మండి లక్షలాది లూటీ చేశారు. సుమారు 30 వేల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. రైల్వే కేబిన్, సిగ్నలింగు పరికరాలు పేల్చి బల్లలు నాశనం చేశారు. అద్దాలను బద్దలుకొట్టారు. గాజు పెంకులతో బూడిదతో స్టేషను భీతావహంగా ఉన్నది. లాయిలా లఫీసు వద్ద విద్యార్థి నాయకుడు శ్రీ చిట్టూరి శ్రీరాములు నాయకత్వాన 33 గురు విద్యార్థులు నిరాహార వ్రతం చేస్తున్నారు.

రెండవ తేదీన సంపూర్ణ హర్తాల్‌కు లఖీల పక్ష సమితి పిలుపు నిచ్చింది. పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నది.

ఆంధ్ర మంత్రివర్గం, శాసన సభ్యులు రాజీనామాలు చెయ్యాలని విద్యార్థులు కోరుతున్నారు (స్వ. వి.)

నరసరావుపేటలో

నరసరావుపేట సేషన్‌ను ధ్వంసం చేసిన ప్రదర్శకులు ఒక పార్సిల్ పెట్టెకు నిప్పు పెట్టారు.

దెందులూరు, భీమడోలు స్టేషన్‌లమధ్య గల లెవెల్‌క్రాసింగ్ గేటును నేడు ప్రదర్శకులు ధ్వంసం చేశారు.

పిఠాపురంలో ప్రదర్శకులు స్టేషన్ ప్లాటుఫారం పెట్లను ధ్వంసం చేశారు.

బొబ్బిలి ఉత్తర కేబిన్‌కు ప్రదర్శకులు నిప్పుపెట్టారు.

అనంతపురంలో పిష్‌ప్లేట్ తొలగింపు

అనంతపురంలోని ఇంజనీరింగ్ శిక్షణాశాల సమీపంలోసికింద్రాబాద్, బెంగుళూర్‌లైన్‌లో పిష్‌ప్లేట్లను ప్రదర్శకులు తొలగించారు. పెంటేను స్తంభాలు ధ్వంసం చేసి తీగలు తెగగొట్టారు.

కదిరి రైల్వేస్టేషన్‌పై ప్రదర్శకులు రాళ్ళవర్షం కురిపించారు. పోలీసులు లాఠీ ప్రదర్శకులు చెదిరిపోయారు.

అనంత పూలు, కదిరి, హిందూపూరు గుంటపల్లి పట్టణాలలో 144 వ సెక్షన్ విధించారు. అనంత పూరంలో పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలను కాపాడుతున్నారు. పుట్టపర్తి, హిందూపురంలో 600 మంది పోలీసులు పహారా బట్టారు.

ఏలూరులో

ఏలూరు, నవంబరు 1 : ఏలూరు నిర్వహించిన ఆంధ్రా బంద్ పూర్తి విజయవంతంగా జరిగింది. అన్ని దుకాణాలు, హోటళ్లు, పార్టీ ఆఫీసు సంస్థలు విద్యా సంస్థలు మూసి వేసి ఉంచారు. బస్సులు మొదలయిన వాటిని రాక పోలు నిలిచి పోయాయి.

ప్రభుత్వ కార్యాలయాలు మామూలుగానే

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3 Editor S Sambha Prasad, Phone : Vijayawada 5667, 5226.

ఆర్థిక, రాజకీయ విధానాలలో లోపాలు

లోక్‌సభలో తీవ్ర విమర్శ : విశ్వాస రాహిత్య తీర్మానంపై చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 2: శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వంపై జన సంఘం ప్రతిపాదించిన విశ్వాస రాహిత్య తీర్మానం మీద ఈవేళ లోక్ సభలో ప్రశాంతంగా, టీవిగా చర్చ జరిగింది. గత జనవరి మాసంలో శ్రీమతి గాంధి ప్రధాన మంత్రి పదవిని చేపట్టిన తరువాత, ఆమె ప్రభుత్వంపై విశ్వాస రాహిత్య తీర్మానం రావటం ఇది రెండవసారి.

చర్చలు జరుగుతుండగా ప్రతిపక్ష సభ్యుల, బెంచీలలోనూ, కాంగ్రెసు సభ్యుల బెంచీల లోనూ కూడా చాలాసేపు లాబీలు మంది సభ్యులు లేరు.

ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వంపై చేసిన ఆరోపణలు తరుచుగా చెప్తూ పచ్చినవే. పరిపాలన అవ్యవస్థగా ఉన్నదని, అవినీతి ప్రబలిందనీ, రాజకీయ పదవులకోసం పెరుగులాట జరుగుతున్నదనీ వారు అన్నారు. ప్రభుత్వం బుద్ధి పూర్వకంగా విద్యార్థులను చంపిస్తుందని కూడా వారు ఆరోపించారు.

ప్రతిపక్షాలు ''బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నవ''ని కాంగ్రెసు సభ్యులు ఆరోపించారు. దేశంలో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలో చైనా ప్రమేయం ఉన్నదని ఇద్దరు కాంగ్రెసు సభ్యులు వాదించారు.

శ్రీమతి సావిత్రిలింగం (కాంగ్రెసు) మాట్లాడుతూ, విద్యార్థుల వద్దనుంచి స్వాధీనం చేసుకొనబడిన పదార్థాలను బట్టి, ముఖ్యమైన కట్టడాలను విధ్వంసం చేయడంలో విద్యార్థులకు తోడ్పడవలసిందిగా అతివాద కమ్యూనిస్టులకు చైనా సూచించినట్లు వెల్లడి అయిందన్నారు.

జనసంఘం నాయకుడు శ్రీ యు. ఎన్. తివేది విశ్వాస రాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, ప్రభుత్వం ప్రాంతీయ తత్వాన్ని ప్రోత్సహించిందనీ, ప్రస్తుతం దేశంలో కనిపిస్తున్న అశాంతికీ, ఆహార కొరతకు, సమస్యలకు అదే కారణమనీ అన్నారు.

స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసానీ, రాజ్యాంగ, ఆర్థిక రాజకీయ, నైతిక రంగాలలో ప్రభుత్వ చర్యలను, నిరోధ విధానానికి సంబంధించిన విషయాలను నిశితంగా విమర్శించారు.

కాంగ్రెసు పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చినట్లయితే భారతదేశం 1967 లో మళ్లీ క్షామాన్ని ఎదుర్కోవలసి వస్తుందని కూడా ఆయన అన్నారు.

''అప్పుడు మీరు (కాంగ్రెసు) సమూహ సమూత్రమే చూడకలుగుతారు''అని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎస్. జి. రంగా ఆ మీరట అన్నారు.

ఇటీవల ఢిల్లీలో జరిపినవింధ్య రాజ్యత్రయ సభ పెద్ద తమాషావంటిదని శ్రీ త్రివేది అన్నారు. భారత్, అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియాలలో ఏదీ నిబంధదేశం కాదన్నారు.

శ్రీ త్రివేది విశ్వాస నిర్మాతలకు అన్యాయం చేస్తున్నారని శ్రీ జోచిమ్‌అల్వా (కాం) ఆరోపించారు.

శ్రీ ఎం.ఆర్. మసానీ (స్వతంత్ర) మాట్లాడుతూ, ప్రభుత్వము పెక్కు సార్లు రాజ్యాంగాన్ని ఉల్లంఘించినదని, సుప్రీంకోర్టు తీర్పులను నిష్ఫలం చేసేందుకు రాజ్యాంగ సవరణలు తెచ్చిందని, శాసనసవరణల్లో ప్రజలు తమ ప్రాథమిక హక్కులు కోల్పోయారని అన్నారు.

దేశరక్షణ నిబంధనలు ప్రభుత్వానికి ఒక 'పూతం'గా ఉన్నవని, ఆ నిబంధనల సహాయంలేకుండా కాంగ్రెసు దైనందిన పాలన సాగించలేకపోతున్నదని ఆయన వివరించారు.

భాషా విషయిక, ప్రాంతీయ వివాదాలను ప్రోత్సహించటంద్వారా కాంగ్రెసుప్రభుత్వం జాతీయసమైక్యతను విచ్ఛిన్నం చేస్తున్నదనీ, ఆయన ఆరోపించారు.

బొంబాయి బంద్‌వల్ల ఏర్పడిన మంత్రి వర్గ సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ, బంద్ సమస్యపై రాజీనామా చేసినందుకు ఆయన శ్రీ శాంతిలాల్‌షాను అభినందించారు.

ప్రణాళికా రచనను విమర్శిస్తూ, ఆర్థిక అంశాలపై కాక హింసా చర్యలకు పూనుకొనటం ద్వారా ఒక ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు నిర్ణయంచేయడమే ఘోరాతి దేశంలో ఏర్పడింపని శ్రీ మసానీ విమర్శించారు.

విదేశీ వ్యవహారాల విషయం ప్రస్తావిస్తూ, మంచేసేదంతా న్యాయమన్న ఘోరాతి ఆర్థికంగా ఇతరులపై ఆధారపడే పరిస్థితివల్ల దేశం ఏకాకి అయి, అంతర్జాతీయ ప్రతిష్టాం కోల్పోయిందని ఆయన పేర్కొన్నారు.

లోటుదారీ ద్రవ్య విధానం ఉండదని హామీ ఇవ్వటం జరిగిందనీ, అయితే అది వచ్చి అబద్ధమని ఆయన చెప్పారు.

నిజ్జలైనవారుకూడా కాంగ్రెసు ఆజేయులనీ, దేశంలో సుస్థిరతకోసం కాంగ్రెసు పాలన కొనసాగించటం అవసరమనీ భావించటం జరుగుతున్నదనీ, కాంగ్రెసు రాజీతం పులి మాత్రమే పని ఆయన పేర్కొన్నారు.

గాంధీపోల్ ఫలితాన్ని శ్రీ మసానీ ప్రస్తావించగా, ''ఈ గాలప్‌పోల్ నిర్వహించింది ఎవరు ? బడా వ్యాపారస్తుల హంగుదార్లా ?'' అని శ్రీ జోచిమ్‌అల్వా (కాం) వెటకారంగా ప్రశ్నించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ సి. కె. భట్టాచార్య మాట్లాడుతూ ఈ విశ్వాస రాహిత్య తీర్మానంలో ''చిత్తశుద్ధి'' లోపించిందన్నారు. ప్రతిపక్షం వారు క్రితం సారి విశ్వాస రాహిత్య తీర్మానాన్ని తీసుకు వచ్చిన అనంతరం, ఏర్పడ్డ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడానికి అవసరమైన కొత్త పరిణామాలు సంభవించలేదన్నారు.

ప్రతిపక్షాలవారి పనియోగంలోకి రాని ''మిసుల్ శక్తి'' ఉన్నదని, దానిని వారు నిర్మాణాత్మకమైన కృషికి వినియోగించాలనీ ఆయన సూచించారు.

పరిపాలనా వ్యవస్థలో అవినీతి ఉన్నదని ఆరోపిస్తూనే, ప్రతి పక్షాలు, ప్రభుత్వోద్యోగుల చేత ఆందోళనలు జరిపించడానికి పోటా పోటీలు పడుతున్నాయని శ్రీ భట్టాచార్య అన్నారు.

ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ వోడిపోయి' శ్రీ మసానీగారిస్వతంత్ర పార్టీ అధికారంలోకి వస్తుందనుకొనటం ''స్వప్న'' విషయమని ఆయన అన్నారు.

శ్రీ మసానీ అభిప్రాయం ఎలా ఉన్నప్పటికీ, దేశంలో సుస్థిరతను కాపాడ గలిగింది ఒక్క కాంగ్రెసు పార్టీయే నన్నారు.

శ్రీ మధుర ప్రసాద్ మిశ్రా (కాంగ్రెసు బీహార్) ప్రసంగిస్తూ, విద్యార్థుల ఆందోళనం వెనుక ఖచ్చితమైన ఎత్తు ఏదో ఉన్నదన్నారు. విద్యార్థుల ఆందోళనలలో కమ్యూనిస్టులు ముందు ఉంటున్నారనీ, ఈ ఆందోళనలను పెకింగ్ రేడియో ప్రశంసిస్తున్నదనీ తెల్పారు.

శ్రీమతి రేణు చక్రవర్తి (మితవాదకమ్యూనిస్టు, పశ్చిమ బెంగాల్) మాట్లాడుతూ, దేశంలోనున్నవు ఎన్నడూ ఈ నాడు జరుగుతున్నంత విధ్వంస కాండ జరుగలేదనీ కాంగ్రెసు అక్రమ పాలనే ఇందుకు కారణమనీ అన్నారు.

విద్యార్థులలో అశాంతిని అణచి వేయడానికి కాల్పులు జరపడమంటే సంభర పడే పోలీసు లను వినియోగించటం మరేదైనా దేశంలో జరిగిం ఉంటే ప్రభుత్వాన్ని తరిమి కొట్టే వారనీ దురదృష్టవశాత్తు భారత దేశం శీఘ్రంగా ''పోలీసు రాజ్యంగా''మారి పోతున్నదనీ ఆమె అన్నారు.

అధ్యాపకులపై దాడి చెయ్యటం ద్వారాను విద్యార్థులను బహిష్కరించటం ద్వారాను, ఈ సమస్య పరిష్కారం కాదాలనీ, దేశీయాంగ మంత్రి విద్యార్థులను కలుసుకుని, వారి సమస్యలను అర్థం చేసుకొనడానికి ప్రయత్నించాలనీ ఆమె సూచించారు.

ప్రతిపక్ష సభ్యులు ''దేశ ద్రిమ్మరులు''ని రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అన్నట్లు వచ్చిన వార్తను పురస్కరించుకుని శ్రీమతి చక్రవర్తి అందుకు తీవ్రమైన ఆక్షేపణ వ్యక్తం చేశారు.

నియత్నాం నుంచి అమెరికా సైదొగా లన్న విషయంలో భారతదేశం ధృఢంగా వ్యవహరించాలని శ్రీమతి చక్రవర్తి తెల్పారు.

కర్నూలులో ప్రదర్శకులపై రెండు సార్లు లాఠీఛార్జి

కర్నూలు, నవంబరు 3 : పోలీసులు నిన్న ఇక్కడ గుంపులపై రెండు సార్లు లాఠీ ఛార్జీ జరిపారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ప్రదర్శకులు గుమి కూడినప్పుడు పోలీసులు పై చర్యను తీసుకొన్నారు. పోలీసులు నిన్న 9 మందిని నిర్బంధించారు. కమ్యూనిస్టు ఎం. ఎల్. సి. శ్రీ నీలం రామచంద్రయ్య, తుంగభద్ర ఇండస్ట్రీస్ కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ బుడ్డ కవి కూడా అరెస్టయినవారిలో ఉన్నారు.

వారు పన్నాలు నిర్వహించిన బంద్ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా ఉద్యోగులతో సహా అన్ని కార్మిక సంఘాల సభ్యులు పాల్గొన్నారు. తుంగభద్రా ఇండస్ట్రీస్ కార్మికులు పీపుల్స్‌పార్క్ దగ్గరకు పూరేగింపుగా వెడుతున్న సమయంలో రోడ్ ట్రాన్స్‌పోర్ట్ డిపో దగ్గర పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ సత్తార్ సాహెబ్, ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. వి. రంగనాయకులు వారిని చెదరి పోవలసిందిగా కోరారు.

అయితే ఈ విజ్ఞప్తిని ప్రదర్శకులు పాటించక పోవడంతో పోలీసులు లాఠీ ఛార్జి జరిపారు.

నిన్న మధ్యాహ్నం పీపుల్స్ పార్కు వద్ద మునిసిపల్ వాల్ట్ కార్మికులు చేరి రాళ్లు విసిరినప్పుడు, పోలీసులు తిరిగి లాఠీ ఛార్జీ చేశారు. ఆ కార్మికుల గృహాలను సోదా చేయగా ఇనుప పలుగులు, గాజు పొడి, గాజు ముక్కలు దొరికాయి. నాగమ్మ అనే కార్మికురాలిని పార్క్ దగ్గర అరెస్టు చేశారు.

పట్టణంలో ప్రజా జీవితం పాక్షికంగా స్తంభించి పోయింది. ఆర్. టి. సి. బస్సులు

సూచించారు.

పరిపాలనా వ్యవస్థలో అవినీతి ఉన్నదని ఆరోపిస్తూనే, ప్రతి పక్షాలు, ప్రభుత్వోద్యోగుల చేత ఆందోళనలు జరిపించడానికి పోటా పోటీలు పడుతున్నాయని శ్రీ భట్టాచార్య అన్నారు.

ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ వోడిపోయి' శ్రీ మసానీగారిస్వతంత్ర పార్టీ అధికారంలోకి వస్తుందనుకొనటం ''స్వప్న'' విషయమని ఆయన అన్నారు.

శ్రీ మసానీ అభిప్రాయం ఎలా ఉన్నప్పటికీ, దేశంలో సుస్థిరతను కాపాడ గలిగింది ఒక్క కాంగ్రెసు పార్టీయే నన్నారు.

శ్రీ మధుర ప్రసాద్ మిశ్రా (కాంగ్రెసు బీహార్) ప్రసంగిస్తూ, విద్యార్థుల ఆందోళనం వెనుక ఖచ్చితమైన ఎత్తు ఏదో ఉన్నదన్నారు. విద్యార్థుల ఆందోళనలలో కమ్యూనిస్టులు ముందు ఉంటున్నారనీ, ఈ ఆందోళనలను పెకింగ్ రేడియో ప్రశంసిస్తున్నదనీ తెల్పారు.

శ్రీమతి రేణు చక్రవర్తి (మితవాదకమ్యూనిస్టు, పశ్చిమ బెంగాల్) మాట్లాడుతూ, దేశంలోనున్నవు ఎన్నడూ ఈ నాడు జరుగుతున్నంత విధ్వంస కాండ జరుగలేదనీ కాంగ్రెసు అక్రమ పాలనే ఇందుకు కారణమనీ అన్నారు.

విద్యార్థులలో అశాంతిని అణచి వేయడానికి కాల్పులు జరపడమంటే సంభర పడే పోలీసు లను వినియోగించటం మరేదైనా దేశంలో జరిగిం ఉంటే ప్రభుత్వాన్ని తరిమి కొట్టే వారనీ దురదృష్టవశాత్తు భారత దేశం శీఘ్రంగా ''పోలీసు రాజ్యంగా''మారి పోతున్నదనీ ఆమె అన్నారు.

అధ్యాపకులపై దాడి చెయ్యటం ద్వారాను విద్యార్థులను బహిష్కరించటం ద్వారాను, ఈ సమస్య పరిష్కారం కాదాలనీ, దేశీయాంగ మంత్రి విద్యార్థులను కలుసుకుని, వారి సమస్యలను అర్థం చేసుకొనడానికి ప్రయత్నించాలనీ ఆమె సూచించారు.

ప్రతిపక్ష సభ్యులు ''దేశ ద్రిమ్మరులు''ని రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అన్నట్లు వచ్చిన వార్తను పురస్కరించుకుని శ్రీమతి చక్రవర్తి అందుకు తీవ్రమైన ఆక్షేపణ వ్యక్తం చేశారు.

నియత్నాం నుంచి అమెరికా సైదొగా లన్న విషయంలో భారతదేశం ధృఢంగా వ్యవహరించాలని శ్రీమతి చక్రవర్తి తెల్పారు.

బీహారు రాష్ట్రానికి లక్షటన్నుల ఆహార ధాన్యాలు

సుప్రభాత్కణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 3 : బీహారు రాష్ట్రానికి ఈ నెలలో లక్ష టన్నుల ఆహారధాన్యాలు కేంద్రం సరఫరా చేయనున్నదని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ బీహార్‌కు చెందిన పార్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రకటించారు.

డిసెంబరులో 1.2 లక్షల టన్నులు పంపగలమని కూడా ఆయన చెప్పారు.

1967 జనవరి నుండి మార్చి వరకు నెలకు రెండు లక్షల టన్నుల చొప్పున కేంద్రం సరఫరా చేయగలదన్నారు. ఈ సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, బీహారు ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సాహి వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. ఎన్. సిన్హాలు కూడా హాజరైనారు.

రానున్న కొన్ని మాసాల వరకు, తమ రాష్ట్రానికి నెలకు కనీసం వాలుగు లక్షల టన్నుల మేరకైనా ఆహార ధాన్యాలు సరఫరా చేయవలసిందిగా పార్లమెంటు సభ్యులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఏర్పడిన

లాల్ బహదూర్ తల్లి మరణం

న్యూఢిల్లీ, నవంబరు 3 : స్వర్గీయ లాల్ బహదూర్‌శాస్త్రి తల్లి శ్రీమతి రామ్‌దులారీ దేవి నేటి మధ్యాహ్నం మరణించారు. ఆమె వయస్సు 85 సంవత్సరాలు.

మినహా మిగిలిన బస్సులు నడిచాయి.

ప్రదర్శకులు శాంతియుతంగా వెళ్లిపోవడానికి పోలీసులు అవకాశం యివ్వకుండా లాఠీఛార్జీకి, బాష్పవాయువు ప్రయోగానికి దిగారని శ్రీ నీలం రామచంద్రయ్య, శ్రీ మహ్మద్ గౌస్ ఆరోపించారు.

ప్యాసింజరుపై విద్యార్థుల దాడి

అలహాబాద్, నవంబరు 2 : స్థానిక విద్యార్థులు నేడు అయ్య—అలహాబాదు ప్యాసింజరుపై రాళ్ల వర్షం కురిపించి కిటికీ తలుపులు మొదలైనవి పగుల గొట్టారు.

పోలీసు బలం ఆ ప్రాంతానికి లాగానే విద్యార్థులు వెళ్లిపోయారు. ఆ తరువాత విద్యార్థులు ఒక జట్టుగా రాళ్లు విసిరారు.

పిల్లలు సుఆలిన్‌నే కోరుతారు



సుఆలిన్ నెమ్మదిగా మీ నోటిలో కరుగుచుండగనే దాని ఆవిరులు మీ గుండె పడిశము, గొంతునొప్పి, దగ్గు, ఊపిరి బాధలను అప్పటికప్పుడే తొలగించును.

Sualin

కిలకిండవలె రుచిగలిగిన ప్రఖ్యాతమైన దగ్గు మందు

ఢిల్లీ • కాన్పూరు • పాట్నా



దినపటి ఉపయోగానికి బిన్నీవారి డ్రిల్లులు, టస్సూరులు మరియు గోల్డ్ స్టాండర్డ్ పాప్‌లీను

దిట్టంగా ఉండి ప్రతినిత్యమూ వేసుకోడానికి ఉత్సాహవంతులకు అందమైన రంగులలో అనేక రకరకాలలో తయారైనవి.

AUTHORISED STOCKIST OF BINNY FABRICS

అనుమతింపబడి ఈ సైన్ బోర్డును ప్రదర్శించే బిన్నీస్ స్టాకిస్టుంవద్ద మీకు కావలసిన బిన్నీ బట్టలను కొనండి.

బిన్నీ-బట్టలకు పెట్టినది పేరు

బెంగళూరు ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, అగ్రహారం రోడ్డు, బెంగళూరు 23.
బిన్నీ & కో లిమిటెడ్, మద్రాసు, వారి అంగవస్త్ర

AVT/BY/3513

"చిన్న మొత్తములలో పొదుపు చేయండి"

** ఆకాశవాణి **

[తెలుగులో వార్తలు: ఉ॥ 6; మ॥ 1.50 సా॥ 7 ఆంగ్లంలో వార్తలు ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥9.]

శనివారం ; నవంబరు 5

హైదరాబాద్ - ఎ

(405.4 మీ)

ఉ : 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 వార్తలు 7.15 సంగీతశిక్షణ 7.30 నాదస్వరం 7.45 సుగం సంగీత్ 8.30 హాలీ పద్మనాభరావు

మ : 11.45 మాధ్యమిక పాఠశాలలకు 12.30 రాష్ట్రీయ కార్యక్రమము 1.00 తరుణభారతి 1.40 చిత్రతపస్సు 2.00 సుగం సంగీత్ 2.20 చూడ్ చూడ్ 3.30 బాలానందం

సా : 5.30 స్థానిక ప్రసారాలు 5.35 విజయవాడ ఎఫ్ 6.25 పిల్లల ప్రసారాలు 6.30 వ్యవసాయిక విశేషాలు 7.15 శీర్షిక 7.30 రేడియో సంగీత సమ్మేళనం 9.30 ఉ.భా. సంగీత కార్యక్రమము 11.10 జనగణమన.

హైదరాబాద్ - బి

కడప : 333.3 మీ
విశాఖపట్నం : 322.6 మీ

సా : 5.30 నుండి రా : 11.10 వరకు

(89.42 మీ)

ఉ : 6.00 ఎఫ్ ఎఫ్

మ : 11.45 దీక్షితర్ కీర్తనలు 12.30 ఎఫ్ ఎఫ్ 2.10 చిత్రగీతం 2.30 పరోమాలిన్ 3.30 ఎఫ్ ఎఫ్

సా : 5.30 ఎఫ్ ఎఫ్ 7.15 ఎఫ్ ఎఫ్ 9.20 విరామసంగీతం 9.30 ఎఫ్ ఎఫ్ 11.10 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ : 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 బజారుధరలు 6.55 విరామసంగీతం 7.30 పాలెల్లి 8.30 రేడియో సంగీత సమ్మేళనం

మ : 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 తరుణభారతి

సా : 3.30 రేడియో సంగీత సమ్మేళనం 5.35 ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు 6.15 ప్రాంతీయ సెయిదిగల్ 6.25 విరామసంగీతం 6.30 పంటసీమలు 7.15 శీర్షిక 7.30 రేడియో సంగీత సమ్మేళనం 9.20 విరామ సంగీతం 9.30 ఉ.భా.సంగీత కార్యక్రమము 11.05 జనగణమన.

మద్రాస్ - ఎ

(416.7 మీ)

ఉ : 6.00 వందేమాతరం 6.05 ఉదయ స్వాదలీగల్ 6.45 సంగీతస్వరం 8.00 చిత్రగానం 8.30 కారికల్ 9.30 రేడియో సంగీత సమ్మేళనం 10.00 సంగీత మంజరి 10.30 మధుర గీతం

మ : 11.55 ప్రాంతీయ సెయిదిగల్ 12.00 కె.ఎస్. హరిహరన్ 12.30 పైనూలు సదాశివరావు భక్తులు 1.00 కె.ఎస్ హరిహరన్ 1.45 చిత్రగానం 3.30 రేడియో సంగీత సమ్మేళనం 5.00 వేణువు 5.30 సంగీత మంజరి 5.45 కళాకూటం 6.00 విరామ సంగీతం 6.20 చిత్రగానం 6.45 వ్యవసాయం దాలుకు 7.30 రేడియో సంగీత సమ్మేళనం 9.15 సంస్కృత కార్యక్రమము 11.30 పిహాల్ 12.00 జనగణమన.

మద్రాస్ - బి

(211.3 మీ)

ఉ : 6.00 ఎఫ్ ఎఫ్ 6.45 ఎఫ్ ఎఫ్ 7.15 సంగీత మంజరి

మ : 11.55 ఎఫ్ ఎఫ్ 1.00 పాశ్చాత్య సంగీతం

సా : 5.30 పాశ్చాత్య సంగీతం 6.20 వాణిజ్య వార్తలు 6.45 వార్తా సంగీతం 7.15 చిత్రగానం 7.30 ఎఫ్ ఎఫ్ 9.10 పాశ్చాత్య సంగీతం 11.05 జనగణ.

ఉమ్మడిగా చండీఘర్ వినియోగం రద్దు ఉద్యమం

అకాళీ నాయకుడు సంత్ ఫతేసింగ్ ప్రకటన

అమృతసర్, నవంబరు 2—చండీఘర్‌ను ఇతర పంజాబీ ప్రాంతాలను కొత్త పంజాబు రాష్ట్రంలో చేర్చటానికి, చండీఘర్‌ను ఉమ్మడిగా వినియోగించే పద్ధతిని రద్దు చేయటానికి ఏట్టి చర్యలనైనా తీసుకొనడానికి నేను సిద్ధమేనని అకాళీదళ్ (సంత్ వర్గం) సంత్‌ఫతే సింగ్‌కు అధికారంచ్చింది.

సమావేశానికి అధ్యక్షత వహించిన సంత్ ఫతేసింగ్ ప్రసంగిస్తూ పంజాబీలకు జరిగిన అన్యాయాన్ని తొలగించేందుకు పోరాడాలని అన్నారు.

ఉమ్మడి పద్ధతులను ప్రవేశపెట్టినందుకు లయన దేశ వ్యవహారాల మంత్రి శ్రీ నందాను నిశితంగా విమర్శిస్తూ శ్రీ నందా ఒక మతోన్మాది అని అన్నారు.

ఈ విషయంలో టీ చర్యలు తీసుకోవాలో తాము ప్రజలమధ్యలోనూ, సీనియర్ అకాళీదళ్ సభ్యులతో చర్చించి కార్యక్రమ ప్రకటిస్తామని సంత్ ఫతే సింగ్ పేర్కొన్నారు.

పంజాబ్ కొత్త మంత్రులకు జరిగే శాఖల పంపిణీ ధనం విషయంగా జరుగుతున్నట్లు కాబట్టి వాటిని బహిష్కరించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

అకాళీలు బలహీనులని ప్రభుత్వం భావించరాదనీ, అకాళీ కోర్కెలను ఆమోదించకపోతే రాష్ట్రంలో కర్ఫ్యూలు తప్పదనీ ఆయన హెచ్చరించారు.

రాజీనామా

కొత్తగా ఏర్పడిన పంజాబీ రాష్ట్రం పట్ల కేంద్రం వహిస్తున్న పక్షపాత వైఖరికి నిరసనగాను, చండీఘర్‌ను ఉమ్మడి ప్రయోజనాలకు వుపయోగించే విషయం పట్ల నిరసనగాను శాసన సభ్యత్వానికి రాజీనామా చేస్తూ తమ రాజీనామా లేఖలను విధాన సభాపతికి పంపవలసిందిగా ఏడుగురు అకాళీదళ్ సభ్యులు తమ లేఖలను సంత్ ఫతేసింగ్‌కు అంద జేశారు.

అకాళీదళ్ (సంత్‌వర్గం) సమావేశం తరువాత ఈ లేఖలను వారు తమ నాయకునికి అందజేశారు.

ఛోపాల్, నవంబర్ 1 : మహా సముండ్ వద్ద నేటి మధ్యాహ్నం జరిగి పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరుపాలని రాయ్‌పూరు జిల్లా మేజిస్ట్రేటును నేడు ఉత్తర్వు జారీ చేశారు.